విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే
సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | బుధవారం 26-03-2025 | సంపుటి : 11 | సంచిక : 69 | పేజీలు : 8 | వెల : రూ 3-00
కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# ఏప్రిల్‌లో మెగా డిఎస్సీ

**మేలో తల్లికి వందనం అమలు**
**కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పనిచేయాలి**
**2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం**
**రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి**
**ప్రజా సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యం కావాలి**
**విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలి**
**కెలక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు ఇర్దేశం**




అమరావతి,మార్చి25: ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. మంగళవారం కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడుతూ.. డీఎస్సీపై స్పష్టత ఇచ్చారు. ఏప్రిల్ మొదటి వారంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రకటిస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణతోనే డీఎస్సీ పోస్టుల భర్తీ ఉంటుందన్నారు. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్లు- ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మే నెల నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సచివాలయంలో రెండు రోజుల పాటు జరగనున్న కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతూ.. కలెక్టర్లు జిల్లా ముఖ్య నిర్వహణా అధికారులు అంటూ..ఏసీ రూమ్‌లకు కలెక్టర్లు పరిమితం కావద్దన్నారు.. సమస్యల పరిష్కారంలో కలెక్టర్లది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యమని వెల్లడించారు.

విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ విధానమని తెలిపారు. కలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదని.. క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదన్నారు. సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలని అన్నారు. అప్పులు తెస్తే ఎంతకాలం కొనసాగిస్తామని ప్రశ్నించారు.వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు ఆమోదించలేదని.. అందుకే ప్రజలు కూటమికి తిరుగులేని తీర్పు ఇచ్చారన్నారు. ఐదేళ్లకు ఒకసారి ప్రజలు తీర్పు ఇస్తారన్నారు. 9 నెలల్లో అనేక హామీలు అమలు చేస్తూ వస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా రూ.4 వేలు పింఛన్ లేదు.. మనం ఇస్తున్నామన్నారు. దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలకు పెంచామని చెప్పుకొచ్చారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని అన్నారు. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌తో అమరావతి అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్న క్యాంటీన్లతో రూ.5కే భోజనం అందిస్తున్నామని.. దీపం-2 కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. చెత్త పన్నును తొలగించామని తెలిపారు. 2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు. విజన్ 2047పై ప్రధానంగా కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు.. పెన్షన్లను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది అన్నారు.. సోలార్ పవర్‌లో భాగంగా 20 లక్షల మందికి సోలార్ పవర్ ఇవ్వడంలో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ ను ప్లాన్ చేసే పనిలో కలెక్టర్లు ఉండాలని స్పష్టం చేశారు.. ప్రజల్లో అత్యంత ప్రభావం కలిగించే వ్యక్తి కలెక్టర్.. కెరీర్‌లో కలెక్టర్... చీఫ్ సెక్రెటరీకి ఇవే ముఖ్యం అన్నారు.. ఇక, రొటీన్‌గా ఉంటే ఏడాది అవుతుంది.. మరో నాలుగేళు కూడా గడిచిపోతాయి అన్నారు. ఈ ప్రభుత్వం.. సంక్షేమం.. అభివృద్ధి.. సుపరిపాలన... ఈ మూడు గుర్తుండాలి.. ప్రజలు ఆనందంగా ఉండాలంటే సంక్షేమం కావాలి.. పెన్షన్ల విషయంలో ప్రభుత్వం చాలా ఉదారంగా ఉంది.. కేవలం పెన్షన్ల కోసం ఏడాదికి 33 వేల కోట్లు అవుతోందని వెల్లడించారు. అమరావతి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. ప్రజల్ని ప్రోగ్రెస్ లో భాగస్వామ్యం చేయాలన్నారు.. 20 లక్షల మందికి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు- చేస్తాం.. ఎట్టి పరిస్థితుల్లో కలెక్టర్లు.. సోలార్ రూఫ్ టాప్ పై దృష్టి పెట్టాలన్నారు.. ప్రీ మాన్‌సూన్ పోస్ట్ మాన్‌సూన్ పై దృష్టి సారించాలి.. ప్రతి జిల్లా కలెక్టరు అరకు కాఫీ పై ఫోకస్ చేయాలన్నారు.. మరోవైపు, మే నెలలో తల్లికి వందనం ఇస్తాం.. త్వరలో విధి విధానాలు వస్తాయని తెలిపారు. 26 జిల్లాల కలెక్టర్ల పెర్ఫామెన్స్ పై సమీక్ష జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర 2047.. వికసిత్ భారత్ పై ప్రధాని నరేంద్ర మోడీ దృష్టి పెట్టారు.. అందుకు అనుగుణంగా.. 175 నియోజకవర్గాలకు విజన్ డాక్యుమెంట్‌లు ఉంటాయన్నారు.. ఎమ్మెల్యే ఆ నియోజకవర్గానికి చైర్మన్ గా ఉంటారని తెలిపారు సీఎం చంద్రబాబు.. గత పాలనతో విసిగి మాకు విస్తృత మద్దతు ఇచ్చారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే ప్రక్రియ చేపట్టాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందాలని అన్నారుమే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభిస్తాం. రూ.15 వేల చొప్పున.. ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇస్తాం. పాఠశాలలు తెరిచేలోగా ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తాం. అయోమయంలో పడేసిన పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం. రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి చేస్తాం. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సహకారం తీసుకుంటున్నాం. ల్యాండ్ మానిటైజేషన్ ద్వారా ఈ అప్పులు తీర్చేస్తామని అన్నారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు చేరాల్సిందే. జీఎస్‌డీపీ, జీవీఏలతో పాటు- తలసరి ఆదాయం కూడా గణనీయంగా పెంచాలి. వచ్చే ఏడాదికి 15 శాతం ప్లస్ జీఎస్‌డీపీ సాధించేలా కలెక్టర్లు కృషి చేయాలి. వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు.

## జస్టిస్ వర్మ అంశంపై రాజ్యసభ చైర్మన్ అఖిలపక్ష సమావేశం

న్యూఢిల్లీ: ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వ్యవహారంపై కార్యాచరణను నిర్ణయించేందుకు రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం సాయంత్రం 4.30 గంటలకు ఈ సమావేశం జరుగనుంది. రాజ్యసభలోని వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్లు సమావేశంలో పాల్గొంటారు. సభా నాయకుడు జేపీ నడ్డా, ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సైతం హాజరవుతున్నారు.జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వ్యవహారంపై ధన్‌ఖడ్ మాట్లాడుతూ, ఇది కచ్చితంగా చాలా తీవ్రమైన అంశమని అన్నారు. దీనిపై కార్యచరణకు సంబంధించి ఫ్లోర్ లీడర్లతో సమావేశం ఏర్పాటు చేయమని ఖర్గే సూచించగా, జేపీ నడ్డా అంగీకరించినట్లు తెలిపారు. జస్టిస్ వర్మ వ్యవహారంలో జరుగుతున్న



పరిణామాలు, తొలిసారి ఇందుకు సంబంధించిన సమాచారం సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఉంచడం అసాధరణ విషయంగా తాము ముగ్గురం భావించినట్టు చెప్పారు.జస్టిస్ వర్మ వ్యవహారంపై ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీ సీజేఐ ఇప్పటికే ఏర్పాటు చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయించింది. అయితే, ఇదంతా కుట్ర అని, ఆ నోట్ల కట్టలతో తనకు ఎలాంటి సంబంధం లేదని జస్టిస్ వర్మ చెబుతున్నారు.

## మంత్రి నారా లోకేష్ సమక్షంలో సిస్కోతో ఒప్పందం

అమరావతి: ఐటీ అడ్వాన్స్ కోర్సుల్లో నైపుణ్యాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం సిస్కోతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ (ఓతినితిబబివతీ సమక్షంలో సిస్కో- ఏపీఎస్ఎస్ డీసీ



ఎంవోయు జరిగింది. ఈ ఒప్పందం ద్వారా 50 వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తారు. విద్యార్థుల్లో ఐటి, అడ్వాన్స్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటి సంస్థ సిస్కో, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడుమ ఒప్పందం జరిగింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఎంవోయుపై సంతకాలు చేశారు.ఈ ఒప్పందం ప్రకారం సిస్కో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎఐ వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను అందిస్తోంది. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ల ను అందిస్తుంది. ఏ కోర్సుల్లో శిక్షణ అందించాలో ఉన్నత విద్యాశాఖ నుంచి ప్రాధాన్యతల ఆధారంగా కోర్సుల జాబితాను ఖరారు చేస్తారు. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యా లను పెంపొందించనుంది. ఆంధ్ర పదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ లను అందిస్తుంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్యను ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే ఈ సహకారం లక్ష్యం.ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించేలా సిస్కో వర్చువల్ విధాన ంలో పోర్టల్ ద్వారా స్వీయ ం-అభ్యసన, బోధకుల నేతృత్వంలో ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ ప్రాక్టికల్ ఎక్స్ పీరియన్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తుంది.

## ఒకే దేశం-ఒకే ఎన్నిక.. జేపీసీ గడువు పొడిగింపు..!



న్యూఢిల్లీ: ఒకే దేశం-ఒకే ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించేందుకు లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలిపింది. కమిటీ పదవీకాలం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి వారం తొలి రోజు వరకు ఉండనున్నది. ఉమ్మడి పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పీపీ చౌదరి లోక్‌సభలో కమిటీ పదవీకాలాన్ని పొడిగించే తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టగా.. వాయిస్ ఓటు ద్వారా ఆమోదించారు. రాజ్యసభ నుంచి కొత్త సభ్యుడికి కూడా పార్లమెంటరీ కమిటీలో స్థానం కల్పించినట్లు లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలిపారు. వైఎస్సార్‌సీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.దాంతో 39 మంది సభ్యుల కమిటీలో ఓ పోస్టు ఖాళీ కావడంతో కొత్తగా సభ్యుడికి చోటు కల్పించారు. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం విధితమే.

## ఏ రాష్ట్రానికి అయినా రాజధాని అవసరం..



అమరావతి: ఏపీ రాజధాని అమరావతిలో మంత్రి నారాయణ ( మంగళవారం పర్యటించారు. ఇప్పటికే పలు పనులకు టెండర్లు ప్రక్రియ పూర్తి చేశారు. నిర్మాణంలో ఉన్న కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల బంగ్లాలను, సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఏ రాష్ట్రానికి అయినా రాజధాని అవసరమని, ప్రస్తుతం రాజధాని లేని రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. గత టీడీపీ (ఆఖ) హాయంలో రూ. 43 వేల కోట్లకు టెండర్లు పిలిచామని, అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా సర్వీస్ భవనాలు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు.కానీ గత ప్రభుత్వం (జగన్ సర్కార్) ఇవేమీ పట్టించుకోలేదని మంత్రి నారాయణ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా అనేక ఇబ్బందులు వచ్చాయన్నారు. ఐఐటీ మద్రాస్‌ను పిలిచి బిల్డింగ్ నాణ్యత పరిశీలించి, కాంట్రాక్టర్లతో చర్చించి కొన్ని సమస్యలు పరిష్కరించామన్నారు. 90 శాతం పనులు టెండర్లు పూర్తి అయ్యాయన్నారు. మొదట క్లీనింగ్‌తో పనులు మొదలు అయ్యాయన్నారు. ఇవాళ సెక్రెటరీ.. ప్రిన్సిపాల్ కార్యదర్శి బంగళాలు పరిశీలించామన్నారు. 186 బంగాళాలు మంత్రులు, జడ్జీలు, కార్యదర్శులు ప్రధాన కార్యదర్శులకు వస్తున్నాయన్నారు. గెజిటెడ్ అధికారులకు 1440,ఎన్జీవోలకు 1995 నిర్మాణాలు వస్తున్నాయని తెలిపారు. అలాగే హై కోర్ట్ 16.85 లక్షల చదరవు అడుగులు వస్తుందన్నారు. అసెంబ్లీ 250 మీటర్ల ఎత్తులో ఉంటుందని, 15 రోజుల్లో కాంట్రాక్టర్ల మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని నారాయణ తెలిపారు.ప్రజలపై ఒక్క పైసా భారం కూడా లేకుండా రాజధాని నిర్మాణం పూర్తి అవుతుందని, వరల్డ్ బాంక్.. ఎడిబి నుంచి రుణాలు తీసుకున్నామని మంత్రి నారాయణ తెలిపారు. ల్యాండ్ వాల్యూ పెరిగిన తర్వాత. అప్పు తీర్చడం జరుగుతుందన్నారు. ప్రజల డబ్బు వృధా చేస్తున్నారని ప్రతిపక్షం చెబుతోందని.. ఇది సరికాదని మంత్రి అన్నారు.మరోవైపు విశాఖ జిల్లా, భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు.

## లక్ష కోట్లతో చారిత్రక బడ్జెట్

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీలో 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను ముఖ్యమంత్రి రేఖా గుప్తా (ఖీవఎప్త్రజీ ఉ బీజూబిజీ) మంగళవారంనాడు ప్రవేశపెట్టారు. రూ. లక్ష కోట్లతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ చరిత్రాత్మకమని సీఎం అభివర్ణించారు. 26 ఏళ్ల తర్వాత బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ ఇదే కావడం విశేషం.'అవినీతి, అసమర్థ' శకం ముగిసిందని, కొత్త బడ్జెట్‌లో మూలధన వ్యయం రెట్టింపు చేశామని సీఎం తెలిపారు. రూ.లక్ష కోట్లతో బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టామని, గత బడ్జెట్ కంటే ఇది 31.5 శాతం ఎక్కువని, ఇదొక అసాధారణ, చారిత్రక బడ్జెట్ అని చెప్పారు. ఈ బడ్జెట్ ప్రధానం 10 కీలక రంగాలపై దృష్టి సారించింది. విద్యుత్, రోడ్లు, నీళ్లు, అనుసంధానం వంటివి ఇందులో ఉన్నారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో రవాణా మౌలిక సదుపాయాల కల్పనకు రూ.1,000 కోట్లు కేటాయించారు. సంక్షేమ పథకాల్లో భాగంగా అర్హత కలిగిన మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం అందించేందుకు రూ.5,100 కోట్లు కేటాయించారు. అదనంగా, రాజధానిలో హెల్త్‌కేర్ సర్వీసులను మెరుగుపరచేందుకు ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజనకు రూ.2,144 కోట్లు కేటాయించారు.



-గత బడ్జె?ట కంటే మూలధన వ్యయం దాదాపు రెట్టింపు చేశారు. గత ఏడాది క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ.15,000 కోట్లు ఉండగా.. దానిని ఈసారి రూ.28,000 కోట్లకు పెంచారు.
-ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో రవాణా అనుసంధానం మెరుగుపరచేందుకు రూ.1,000 కోట్లు కేటాయించారు.
-బ్రిడ్జిల నిర్మాణం, నిర్వహణకు రూ.3,843 కోట్లు
-పీఎం జన్ ఆరోగ్య యోజనకు రూ.2,144 కోట్లు. ఆయుష్మాన్ భారత్ యోజన కింద రూ.10 లక్షల కవరేజీ.
-మహిళా సమ్మాన్ యోజన కింద మహిళలకు నెలనెలా రూ.2,500 ఆర్థిక సాయం అందించేందుకు రూ.5,100 కోట్ల కేటాయింపు.
-మహిళా భద్రతను పెంచేందుకు సిటీ అంతటా 50,000 సీసీటీవీల ఏర్పాటు.
-సామాజిక భద్రత, సంక్షేమం కోసం రూ.10,047 కోట్లు

# సంపాదకీయం

బుధవారం 26-03-2025

## పదేళ్లలో ఇండియా జీడీపీ డబుల్

భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ముందంజలోనే ఉంది. ఈ క్రమంలో ఈజ25లో భారతదేశ జీడీపీ వృద్ధి గత 10 సంవత్సరాలలో రెట్టింపు అయింది. 2015లో 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 4.3 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేయడం జరిగింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన డేటాలో ఈ సమాచారం ఇచ్చారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందడం వల్ల, భారతదేశ జీడీపీ 2025లో జపాన్, 2027లో జర్మనీ కంటే ముందు వరుసలో నిలవనుంది. ఐఎంఎఫ్ డేటా ప్రకారం భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. ఇది విధాన సంస్కరణలు, బలమైన ఆర్థిక వృద్ధి కారణంగా పేర్కొంది. 10 సంవత్సరాలలో భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తిని రెట్టింపు చేసి 105 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఐఎంఎఫ్ డేటా తెలిపింది. 2015లో 2.1 ట్రిలియన్ డాటర్ల నుండి 2025లో 4.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. గతంలో పోల్చితే, అదే కాలంలో అమెరికా 66 శాతం, చైనా జీడీపీ 44 శాతం పెరిగాయి. దీంతో, భారతదేశం ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్ (30.3 ట్రిలియన్ డాలర్లు), చైనా (19.5 ట్రిలియన్ డాలర్లు), జర్మనీ (4.9 ట్రిలియన్ డాలర్లు), జపాన్ (4.4 ట్రిలియన్ డాలర్లు) తర్వాత ప్రపంచంలో పరంగా ఐదవ అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. ఐఎంఎఫ్ డేటా ప్రకారం, గత దశాబ్దంలో జపాన్ జీడీపీ సున్నాగా పెరగడంతో, భారతదేశం త్వరలో జపాన్‌ను అధిగమించనుంది. గత దశాబ్దంలో యునైటెడ్ కింగ్‌డమ్ జీడీపీ 28 శాతం వృద్ధి చెందగా, ఫ్రాన్స్ జీడీపీలో 38 శాతం వృద్ధిని సాధించింది. 2015లో 2.4 ట్రిలియన్ డాలర్ల నుండి 2025 నాటికి 3.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. 50 శాతం కంటే ఎక్కువ జీడీపీ వృద్ధిని సాధించిన ఇతర అగ్ర ఆర్థిక వ్యవస్థలు రష్యా (57 శాతం), ఆస్ట్రేలియా (58 శాతం), స్పెయిన్ (50 శాతం)గా ఉన్నాయి. భారతదేశ జీడీపీ వృద్ధిని అపూర్వమైన రేటుతో చూపిస్తున్న డేటాను బిజెపి మంత్రి అమిత్ మాల్వియా తన అధికారిక చీ పోస్ట్ ద్వారా పంచుకున్నారు.ఈ వృద్ధి వేగం భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక సూపర్ పవర్‌గా నిలబెట్టింది. 2025 నాటికి జపాన్‌ను, 2027 నాటికి జర్మనీని అధిగమిస్తుందని బీజేపీ నాయకుడు అమిత్ మాల్వియా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో షేర్ చేసిన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ అసాధారణ విజయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి, ఆయన ప్రభుత్వ అవిశ్రాంత కృషికి నిదర్శనమని మాల్వియా పేర్కొన్నారు. చురుకైన ఆర్థిక విధానాలు, సాహసోపేతమైన నిర్మాణాత్మక సంస్కరణలు, వ్యాపారాన్ని సులభతరం చేయడంపై అవిశ్రాంత దృష్టి ద్వారా, మోదీ ప్రభుత్వం భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మార్చింది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మునుపటి ఏ ప్రభుత్వం సాధించని విజయం ఇది అని అమిత్ మాలవ్య అన్నారు. మార్చి నెల ప్రారంభంలో, భారతదేశం వివేకవంతమైన విధానాలను ప్రశంసిస్తూ, ఐఎంఎఫ్ కార్యనిర్వాహక బోర్డు, దేశం బలమైన ఆర్థిక పనితీరు 2047 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మారడానికి కీలకమైన సంస్కరణలను స్వీకరించడంలో సహాయపడుతుందని పేర్కొంది. అధిక-నాణ్యత ఉద్యోగాలను సృష్టించడానికి, దేశంలో పెట్టుబడులను ఆకర్షించడానికి నిర్మాణాత్మక సంస్కరణలు చాలా కీలకమని ఐఎంఎఫ్ కార్యనిర్వాహక బోర్డు పేర్కొంది.దేశ జీడీపీలో ప్రైవేట్ వినియోగం వాటా పెరిగినందున దేశ ఆర్థిక వృద్ధి మరింత సమతుల్యంగా మారుతోందని ఇటీవల విడుదలైన క్రిసిల్ నివేదిక వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో ముందస్తు అంచనాలో 10 బేసిస్ పాయింట్లు స్వల్పంగా సవరించి 6.5 శాతానికి చేర్చడం జరిగింది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన వాస్తవ వృద్ధి కరోనా మహమ్మారికి ముందు దశాబ్దంలో వచ్చిన సగటు 6.6 శాతానికి చేరువైంది. సవరించిన వృద్ధి గణాంకాలపై క్రిసిల్ చీఫ్ ఎకనామిస్ట్ ధర్మకీర్తి జోషి మాట్లాడుతూ.. గత ఏడాది వృద్ధిలో 100 బేసిస్ పాయింట్లు పెంచి 9.2 శాతానికి సవరించిన తర్వాత ఈ పెరుగుదల సాధ్యమైందని అన్నారు. సాధారణ రుతుపవనాలు, తక్కువ ఆహార ద్రవ్యోల్బణం, ప్రస్తుత ద్రవ్య చక్రంలో 75-100 బేసిస్ పాయింట్ల రేటు కోతలు వంటి అంశాల కారణంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి సాధించే అవకాశం ఉందని అంచనా వేశారు.దేశంలో ప్రైవేట్ వినియోగం నానాటికీ పెరుగుతుంది. ఇది ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, గృహ పెట్టుబడులు రెండూ వేగంగా అభివృద్ధి చెందాయి. అయితే భారత్‌లో కార్పొరేట్ పెట్టుబడులు ఇంకా ఆశించినంతగా పుంజుకోలేదు. కొనసాగుతున్న సుంకాల యుద్ధాలు, చైనా డంపింగ్ భయం కారణంగా కార్పొరేట్ రంగం పెట్టుబడులపై అంతగా ఆసక్తి చూపడం లేదు. టారిఫ్‌ల వల్ల వచ్చే నష్టాల సంక్లిష్టత ఇప్పటికే ప్రారంభమైంది.

# తమిళనాడులోకి జనసేన



చెన్నై, మార్చి 25, పవన్ కళ్యాణ్ కొద్ది రోజులుగా తమిళనాడులో సైతం హల్చల్ చేస్తున్నారు. పవన్ సనాతన ధర్మ పరిరక్షణకు బలమైన వ్యవస్థ కావాలని పోరాట బాట పట్టినప్పుడు తమిళనాడు నుంచి ఎక్కువగా విమర్శలు వచ్చాయి. తమిళ నేతలంతా పవన్ పై వ్యక్తిగత కామెంట్లకు సైతం దిగారు. నటుడు ప్రకాష్ రాజ్ అయితే బిజెపి అజెండా అంటూ అనుమానాలు కూడా వ్యక్తం చేశారు. మొన్నటికి మొన్న హిందీ భాష పై జరిగిన వివాదంలో కూడా పవన్ తమిళ నేతల తీరును తప్పు పట్టారు. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో ఏ రాష్ట్ర నేతలతో లేని విధంగా తమిళ నేతలతో పవన్ ఆగ్రహంగా వ్యవహరిస్తుండడం అనుమానాలకు తావిచ్చింది. అయితే పవన్ తమిళనాడులో జనసేన విస్తరించాలన్న ఆలోచనతో ఇదంతా చేసినట్లు ప్రచారం ప్రారంభమైంది. అందుకు తగ్గట్టుగానే పవన్ సైతం ఈ విషయంలో క్లారిటీ ఇచ్చారు.వరుసగా తమిళ నేతలతో జరుగుతున్న వివాదాల నేపథ్యంలో.. ఓ తమిళ టీవీ పవన్ కళ్యాణ్ ను ఇంటర్వ్యూ చేసింది. ఈ క్రమంలో తన జనసేన తమిళనాడులో విస్తరిస్తానని తేల్చి చెప్పారు పవన్ కళ్యాణ్. ఇటీవల పిఠాపురం జనసేన ఆవిర్భావ సభలో పవన్ హిందీ విషయంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే హిందీ భాషను తమపై బలవంతంగా రుద్దుతున్నారని తమిళనాడులో ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ తరుణంలో పవన్ చేసిన వ్యాఖ్యలు మిస్ ఫైర్ అయ్యాయి. ఈ క్రమంలో ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. హిందీ నిర్బంధంగా నేర్పించాలనే విధానానికి తాను కూడా వ్యతిరేకమని స్పష్టం చేశారు. తాను స్వచ్ఛందంగానే తమిళంతో పాటు హిందీని నేర్చుకున్నట్లు తెలిపారు.పవన్ హిందీ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిటిష్ వారు తీసుకొచ్చిన ఇంగ్లీష్ భాష నేర్చుకోవడానికి లేని భయం.. దేశంలోని హిందీ భాష నేర్చుకునేందుకు ఎందుకని పవన్ ప్రశ్నించారు. నేతలు హిందీలో ప్రసంగాలు చేస్తుంటారు. కానీ హిందీని మాత్రం విమర్శిస్తుంటారని తప్పు పట్టారు పవన్. మరోవైపు తమిళనాడులో బిజెపి తప్పకుండా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు పవన్. రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చునని చెప్పారు. భవిష్యత్తులో తన జనసేన సైతం తమిళనాడులో విస్తరించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారుఇటీవల జరుగుతున్న పరిణామాలతో తమిళనాడులో జనసేననుఅభిమానించేవారు పెరుగుతున్నారు. తమిళనాడు రాజకీయాల్లో భిన్న పరిస్థితుల నేపథ్యంలో పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని సైతం జై కొట్టిన వారు ఉన్నారు. అందుకే పవన్ తాజాగా ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. జనసేన పార్టీకి తమిళనాడులో కూడా విపరీతమైన అభిమానులు ఉన్నారు. పవన్ కళ్యాణ్ ప్రసంగాలను తమిళనాడు వాసులు ఎక్కువగా వాచ్ చేస్తుంటారు. డబ్బులు అవసరం ఉన్నన్ని రోజులు నటిస్తానని కూడా చెప్పుకున్నారు పవన్ కళ్యాణ్. రాజకీయాలతో పాటు సమానంగా సినీ కెరీర్ కొనసాగుతుందని.. అదే సమయంలో వివిధ రాష్ట్రాల్లో జనసేన విస్తరించనునట్లు కూడా చెప్పారు పవన్.

# మళ్లీ కవ్విస్తున్న చైనా

న్యూఢిల్లీ, మార్చి 25, భారత్?చైనా సరిహద్దు వివాదం పరిష్కారానికి చర్చలు జరుగుతున్న వేళ, చైనామరోసారి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడింది. లద్దాఖ్ భూభాగంలోని కొంత ప్రాంతంలో రెండు కొత్త కౌంటీలుహెఆన్, హెకాంగ్‌ఏర్పాటు చేస్తున్నట్లు 2024 డిసెంబర్ 27న చైనా ప్రకటించింది. ఈ కౌంటీలు న్జియాంగ్‌లోని హోటన్ ప్రిఫెక్చర్‌లో ఉన్నప్పటికీ, వీటిలో కొంత భాగం భారత్ లద్దాఖ్‌లోని అక్సాయ్ చిన్‌లోకి చొచ్చుకొస్తుందని కేంద్రం ఆరోపిస్తోంది. దీనిపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, ఈ దురాక్రమణను ఎన్నటికీ సహించబోమని స్పష్టం చేసింది. విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్‌పార్లమెంట్‌లో ఇలా వెల్లడించారు: "చైనా కౌంటీల ఏర్పాటు మా దృష్టికి వచ్చింది. ఈ కౌంటీల్లో కొన్ని భాగాలు లద్దాఖ్ పరిధిలోని భారత భూభాగంలోకి వస్తాయి. ఈ అక్రమ ఆక్రమణను మేం ఎప్పుడూ అంగీకరించలేదు. భారత సార్వభౌమత్వంపై మా స్థిరమైన వైఖరిని ఈ చర్యలు మార్చలేవు, చైనా బలవంతపు ఆక్రమణకు చట్టబద్ధతనూ ఇవ్వలేవు." ఈ విషయంలో భారత్ దౌత్య మార్గాల ద్వారా నిరసన తెలిపినట్లు ఆయన తెలిపారు. చైనా ఈ కౌంటీలతో పాటు సరిహద్దు ప్రాంతాల్లో అభివృద్ధి ప్రాజెక్టులను కూడా చేపడుతోందని, దీనిపై తమకు సమాచారం ఉందని విదేశాంగ శాఖ వెల్లడించింది. అక్సాయ్ చిన్‌ను 1962 నుంచి చైనా నియంత్రిస్తున్నప్పటికీ, భారత్ దానిని తన భూభాగంగా భావిస్తుంది. ఈ కొత్త చర్యలు సరిహద్దు ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశం ఉంది.చైనా చర్యలకు ప్రతిస్పందనగా, భారత్ సరిహద్దు మౌలిక సదుపాయాలపై దష్టి సారించింది. "గత దశాబ్దంలో సరిహద్దు అవసరాల కోసం బడ్జెట్‌ను పెంచాం. సరిహద్దు రహదారుల సంస్థకు మూడు రెట్లు అధిక నిధులు, సొరంగాలు, వంతెనల నిర్మాణం చేపట్టాం," అని కీర్తివర్ధన్ సింగ్ వివరించారు. 2020 గల్వాన్ ఘర్షణల తర్వాత ఉద్విగ్నంగా ఉన్న సంబంధాల నేపథ్యంలో, చైనా ఈ చర్యలు సరిహద్దు వివాదాన్ని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి.

# కనీసం అవశేషాలు దొరుకుతాయా...

మహబూబ్ నగర్, మార్చి 25,శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో జరిగిన ప్రమాదంలో ఏడుగురు మృతదేహాల ఆచూకీ తెలియలేదు. దీంతో టన్నెల్ లోతప్పిపోయిన కార్మికుల కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. ప్రమాదం జరిగి నెల రోజులు దాటుతున్నప్పటికీ ఇప్పటికీ మృతదేహాల ఆచూకీ మాత్రం లభించకపోవడం పై వారు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నాళ్లు ఇలా పడిగాపులు కాయాలంటూ వారు ప్రశ్నిస్తున్నారు. మరొక వైపు శ్రీశైలం టన్నెల్ లో సహాయక చర్యలు నిరంతరం కొనసాగు తున్నాయి. దాదాపు పన్నెండు బృందాలు నిరంతరం టన్నెల్ లో సహాయక చర్యలు చేపడుతున్నా ఎటువంటి ఫలితం కనిపిం చడం లేదు టన్నెల్ లో తాజా పరిస్థితిని ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష చేయనున్నారు. ఉన్నతాధికారులు ఇచ్చే ఫీడ్ బ్యాక్ తో ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించనున్నారు. ఇప్పటి వరకూ టీబీఎం మిషన్ తొలగింపు, బురదను తవ్వకం పూర్తి కాకపోవడంతో మృతదేహాలు ఉంటాయని భావిస్తున్న ప్రాంతంలో తవ్వకాలు సాధ్యపడటం లేదు. రోబోలను పెట్టి తవ్వకాలు జరిపినా సాధ్యం కాకపోవడంతో ఇక కార్మికుల చేత తవ్వకాలు జరిపించాలని ఉన్నతాధికారులు భావించినా అది ప్రమాదకరంగా ఉండటంతో కొంత వెనుకంజ వేస్తున్నారు. బంధువులకు అప్పగించాలని... ఏడుగురు మృతదేహాలు ఇక లభ్యమయ్యే అవకాశాలు లేవు. కనీసం అవశేషాలు అయినా బంధువులకు అప్పగించాలన్న ఉద్దేశ్యంతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు ఉన్నతాధికారుల తెలిపారు. మృతదేహాలను గుర్తించేందుకు ఫోరెన్సిక్ బృందాల సహకారం తీసుకుంటామని, అవశేషాలు లభ్యమయ్యేంత వరకూ సహాయక చర్యలు కొనసాగించడం తప్పని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఫిబ్రవరి 22న ఉదయం 8 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. టన్నెల్‌లో పని చేసేందుకు మె?త్తం 40 మంది కార్మికులు లోపలికి వెళ్లగా.. అకస్మాత్తుగా పైకప్పు కూలిపోయింది. ఈ ఘటనతో భయాందోళనకు గురైన కార్మికులు బయటకు పరుగులు తీశారు. వీరిలో 32 మంది ప్రాణాలతో బయటపడగా... 8 మంది సిబ్బంది లోపలే చిక్కుకుపోయారు. దీంతో రంగంలోకి దిగిన రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ర్యాట్‌హోల్ మైనర్స్, సింగరేణి, హైడ్రా సహా.. దేశంలోని అత్యుత్తమ కేంద్ర, రాష్ట్ర ఏజెన్సీలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి.దాదాపు 15 రోజుల తర్వాత ఒకరి మృతదేహం దొరికింది. కేరళ కేడావర్ డాగ్స్ స్క్వాడ్ సహాయంతో అనుమానిత ప్రాంతాలను గుర్తించి తవ్వకాలు జరపగా.. టీబీఎం (టన్నెల్ బోర్ మెషిన్) ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ మృతదేహం మాత్రమే దొరికింది. మిగిలిన ఏడుగురి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్న ఫలితం లేదు. ఈ సొరంగం ప్రమాదం దేశంలోనే చాలా అరుదైనదని నిపుణులు అంటున్నారు. సొరంగం మె?త్తం పొడవు 14 కి.మీ కాగా.. 13.85 కిలోమీటర్ల దగ్గర పైకప్పు కూలిపోయింది. మట్టి, రాళ్లు, బురద, సిమెంట్ దిమ్మెలు, నీరు, టీబీఎం శిథిలాలు 11వ కిలోమీటరు నుంచి 13.85 కిలోమీటర్ల వరకు ఎక్కడికక్కడ పేరుకుపోయాయి. నిమిషానికి 5 వేల లీటర్ల నీరు ఊరుతుండటంతో అందులోని మట్టి గట్టిగా మారింది. మట్టి గట్టిగా ఉండటం, పైకప్పు బలహీనంగా ఉండటంతో సహాయక చర్యలు జాగ్రత్తగా కొనసాగిస్తున్నారు.దేశంలోని ఉత్తమ కేంద్ర, రాష్ట్ర ఏజెన్సీల బృందాలు దాదాపు 1000 మందితో మూడు షిఫ్టుల్లో 24 గంటలూ పని చేస్తున్నాయి. అయినా సహాయక చర్యల్లో ఏమాత్రం పురోగతి కనిపించడం లేదు. దేశంలోనే అరుదైన సొరంగ ప్రమాదంగా నిపుణులు చెబుతున్నారు. మట్టి, రాళ్లు, బురద, సీసీ సెగ్మెంట్స్, నీరు, టీబీఎం శిథిలాలన్నీ సొరంగంలో 11వ కి.మీ. నుంచి 13.85 కి.మీ. వరకు పేరుకుపోయాయని.. వీటి ద్వారా సహాయక చర్యలకు ఆటకం కలుగుతోందని అంటున్నారు. కాగా, అందులో చిక్కుపోకుపోయిన ఏడుగుర ప్రాణాలతో ఉండే ఛాన్స్ లేదని.. కాబట్టి సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని రెస్క్యూ సిబ్బంది చెబుతున్నారు. టీబీఎం యంత్రాన్ని కట్ చేసి.. తవ్వకాలు జరుపుతున్నామని త్వరలోనే మిగిలిన ఏడుగురి ఆచూకీ కనుగొంటామని అంటున్నారు.

# కొత్త బీజేపీ అధ్యక్షుడు ఎవరు

హైదరాబాద్, మార్చి 25, కేంద్ర మంత్రి, ప్రస్తుత తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డిహుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. షెడ్యూలు ప్రకారం.. సికింద్రాబాద్‌లో జరిగే ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొనాల్సి ఉంది. దాన్ని రద్దు చేసుకొని మరీ ఢిల్లీకి వెళ్లారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడి నియామకం కోసం కసరత్తు జరుగుతున్న ఈ సమయంలో కిషన్ రెడ్డి ఉన్నపళంగా ఢిల్లీకి వెళ్లడం చర్చనీయాంశంగా మారిందిప్రస్తుతం తెలంగాణలో బీజేపీ దూకుడు మీద ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంతో.. కేడర్ కూడా జోష్‌లో ఉంది. అయితే.. కిషన్ రెడ్డి ప్రస్తుతం తెలంగాణ బీజేపీకి సారథ్యం వహిస్తున్నారు. అదే సమయంలో కేంద్రంలో మంత్రిగా ఉన్నారు. దీంతో రెండు బాధ్యతలు నిర్వహించడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో కొత్త అధ్యక్షుడిని నియమిస్తారని ప్రచారం జరిగింది. కానీ వివిధ కారణాలతో ప్రకటన వాయిదా పడుతూ వస్తోంది.కమలం పార్టీ పెద్దలు.. కొత్త అధ్యక్షుడి ఎంపిక విషయంలో అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రాంతాలు, సామాజిక సమీకరణాలు వంటి అంశాలను లెక్కలోకి తీసుకుందని సమాచారం. నేతలందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్లే విధంగా ఉండే నాయకుడికి అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.రాష్ట్ర అధ్యక్షుడి రేసులో చాలామంది నేతలు ఉన్నారు. ముఖ్యంగా డీకే అరుణ, ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరే కాకుండా.. రఘునందన్ రావు, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కూడా అధ్యక్ష పగ్గాల కోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికల పరిశీలకురాలుగా ఉన్న శోభా కరంద్లాజే ఇప్పటికే నేతల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఆ నివేదికను బీజేపీ పెద్దలకు అందించినట్టు సమాచారం.ఈసారి బీసీ నేతకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీల గురించి పెద్ద చర్చే జరుగుతోంది.

# గులాబీ కాదని చెయ్యి అందుకుంటే...

వరంగల్, మార్చి 25, రామేశ్వరం వెళ్ళినా.. శనీశ్వరం తప్పడం లేదనన్నటు తయారైందంట ఆ సీనియర్ ఎమ్మెల్యే పరిస్థితి. గులాబి పార్టీలో వర్గ పోరు తట్టుకోలేక హస్తం పార్టీలోకి మారితే.. ఇప్పుడు ఇక్కడా అదే వర్గపోరుతో తలపట్టుకోవాల్సి వస్తుందంట. ఉపముఖ్యమంతి సహా పలు పదవులు అనుభవించిన ఆ నాయకుడు ఇంటిపోరు తట్టకోలేక సతమతమవుతున్నారంట. ఇప్పుడు తనపై అధిష్టానానికి ఫిర్యాదు చేయడానికి ప్రత్యర్థులు సిద్దమవుతుండటంతో టెన్షన్ పడిపోతున్నారంట.ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ రాజకీయాలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి. తెలంగాణ రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రులుగా పనిచేసిన ఇద్దరు నేతలు అక్కడివారే. తాటికొండ రాజయ్య, కడియం శ్రీహరి ఇద్దరూ నిన్నటి వరకు గులాబీ పార్టీలో ఉన్నవారే. రాజయ్యకు ఉపముఖ్యమంత్రి పదవి తీసేసి కడియం శ్రీహరికి కట్టబెట్టినప్పటి నుంచి ఇద్దరి మధ్య ఉన్న పోరు తారాస్థాయికి చేరుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాజయ్యను కాదని కడియం శ్రీహరికి కేసీఆర్ టికెట్ ఇవ్వడంతో రాజయ్య వర్గం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది.రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితులు, గులాబీ పార్టీ అధిష్టానం తీరుతో విసుగెత్తిన కడియం శ్రీహరి గెలిచాక హస్తం పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నుండి తన కూతురు కడియం కావ్యకి వరంగల్ ఎంపీ టికెట్ తెచ్చుకొని ఆమె విజయంలో కీలక పాత్ర పోషించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా కడియం శ్రీహరికి అసలు పంచాయతీ మళ్ళీ మొదలైందంట. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా 800 కోట్ల రూపాయల నిధులతో పలు కీలక అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.సీఎం పర్యటన సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా కేడర్‌తో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసిన కడియం..

### కడియానికి కలిసి రాని కాలం

రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రస్తుతం నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న సింగపురం ఇందిరను పక్కన పెట్టారనే టాక్ వినిపిస్తోంది. పార్టీలో చేరిన తర్వాత అందరినీ కలుపుకోవాల్సిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తన వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని.. ఇన్నాళ్లు కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలను నాయకులను పట్టించుకోలేదని చర్చ జరుగుతుంది.అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరికి గట్టి పోటీ ఇచ్చి ఓటమిపాలైన సింగపురం ఇందిరను కావాలనే కార్నర్ చేస్తున్నాడని ఇందిరా అనుచరులు చెబుతున్నారట. అందుకోసమే సీఎం సభ ఏర్పాట్ల విషయంలోనూ, సీఎంను నియోజకవర్గానికి ఆహ్వానించే విషయంలోనూ ఇందిరకు సమాచారం ఇవ్వలేదట. సాధారణ కార్యకర్తలారా ఇందిరను ట్రీట్ చేశారని అందుకే సీఎం సభకు సైతం ఇందిర డుమ్మా కొట్టారని ఆమె సన్నిహితులు గుసగుసలాడుకుంటున్నారుఆ క్రమంలో స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ లో వర్గ విభేదాలు పూర్తిగా తొలగిపోలేదనే టాక్ నడుస్తోంది. చాలా రోజులుగా ఇందిర వర్గం కాంగ్రెస్ లోకి వచ్చిన కడియం శ్రీహరి వర్గంతో కలవలేక పోతుందట. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇందిర తన కేడర్ ని కాపాడుకుంటూ వచ్చే ప్రయత్నం చేశారు. మారిన రాజకీయాల నేపథ్యంలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి పార్లమెంట్ ఎన్నికల నాటికి కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఇక అప్పటినుంచి వీరి మధ్య వర్గ విభేదాలు మరింత పెరిగిపోయాయంటున్నారు.కడియం శ్రీహరి చేరిక సందర్భంగా ఇందిరకి కాంగ్రెస్ పెద్దల నుంచి పలు హామీలు లభించినట్లు చెప్తున్నారు. ఇందిర వర్గీయులకి నామినేటెడ్ పదవులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో ప్రాధాన్యత ఇస్తామని చెప్పారంట. అయితే ఆ హామీలేవి ఇంతకాలం అమలు కాకపోతుండటంతో ఇందిర వర్గీయులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు స్టేషన్ ఘన్పూర్ లో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఇందిరకు కనీసం సమాచారం కూడా లేకపోవడంతో ఆమె కూడా అసంతృప్తితో కనిపిస్తున్నారు.కడియం కాంగ్రెస్‌లో చేరే సమయంలో పార్టీలో ఇందిరకి సముచిత స్థానం కల్పించడానికి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తామని కాంగ్రెస్ నాయకత్వం హామీ ఇచ్చి.. పార్లమెంట్ ఎన్నికల్లో పని చేయించుకుందంట. ఇప్పటివరకు ఆమెకి ఎలాంటి పదవి రాకపోగా స్టేషన్ ఘన్పూర్ లో తన వర్గం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతుందననే ఆవేదనలో ఆమె ఉన్నారట. సీఎం సభ సందర్భంగా కూడా కడియం శ్రీహరి ఆమెను నిర్లక్ష్యం చేయడం వల్లే ఆవిడ ఆ సభకి దూరంగా ఉన్నారని ఇందిర వర్గం బహిరంగంగానే చెబుతుంది. మొక్కుబడి సమాచారం మాత్రమే ఇచ్చి ఇందిరని కనీసం సభకు రాకుండా కడియం శ్రీహరి ఎత్తులు వేశారని ఇందిర వర్గం ఆగ్రహంతో ఉన్నారట.మంతనాలు జరిపి కడియం శ్రీహరి పిలవకపోయినా స్టేషన్ ఘన్పూర్‌లో సీఎం పాల్గొనే సభకి హాజరైతే ఎలా ఉంటుందని సమాలోచనలు జరిపారంట. అయితే కడియం శ్రీహరి వ్యవహార శైలి అధిష్టానానికి తెలిసేందుకైనా ఈ సభకు వెళ్లకూడదని డుమ్మా కొట్టారని ఇందిర వర్గంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.కడియం ఏఐసీసీ పెద్దల వద్ద తన గోడు వెల్లబోసుకునేందుకు సిద్ధమవుతున్నారట. గత ఎన్నికల్లోను ఏఐసీసీ పెద్దల అండతోనే సింగపురం ఇందిరా టికెట్ తెచ్చుకున్నారని.. ఆ స్థాయిలో ప్రభావం చూపగల సత్తా ఇందిరకు ఉందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆ క్రమంలో ఇన్ని రోజులు కడియం శ్రీహరి తీరును లైట్ గా తీసుకున్న ఇందిరా అమితుమీ తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నారట. 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడితే, తనను పక్కన పెడుతున్నారన్న ఆవేదనతో.. ఏఐసిసి పెద్దల వద్దే తన విషయం తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నారని ఇందిర అనుచరులు చెప్పుకుంటున్నారు.

# ఆ ఊరికి ఏమైంది...

## గ్రామంలో ప్రతి ఇంటిలో క్యాన్సర్ పేషంట్

కాకినాడ, మార్చి 25, ఒకరికి కాదు.. ఇద్దరికి కాదు.. ఏకంగా గ్రామంలో సుమారు 200 మందికి పైబడే కేన్సర్ వ్యాధి లక్షణాలు నిర్ధారణ అవ్వడం కలవరానికి గురిచేస్తోంది.. వైద్యపరీక్షల ద్వారా 23 మందికి కేన్సర్‌ను గుర్తించిన అధికారులు గ్రామంలో ఉన్న పరిస్థితిని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతితోపాటు ఉన్నతాధికారులకు వివరించారు.. ఇంకా గ్రామంలో ఎంతమందికి క్యాన్సర్ ఉందో తెలుసుకునే ప్రయత్నంలో నిమగ్నమైన అధికారులు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారు.. ప్రాధమికంగా గ్రామంలో చాలా మంది చిన్నారుల్లో కూడా కాలేయ సంబందిత వ్యాధులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలుస్తోంది.. ఇదిలా ఉంటే బలభద్రపురంలో క్యాన్సర్ కోరల్లో ప్రజలు చిక్కుకుంటున్న పరిస్థితిపై అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీలో కూడా ప్రస్తావించడంతో దీనిపై ప్రభుత్వ, అధికార యంత్రాంగం కూడా ప్రత్యేక దృష్టిసారించిన పరిస్థితి కనిపించింది.. బలభద్రపురం గ్రామంలో క్యాన్సర్ కోరలు చాస్తోందన్న వార్త గ్రామంలో తీవ్ర భయాందోళనలు నెలకొంటున్న పరిస్థితి కనిపిస్తోంది.. తమ ఒంట్లో ఏ క్యాన్సర్ రాకాసి ఉందోనన్న అనుమానాలు ఆ గ్రామస్తుల మాటల్లో కనిపిస్తున్నాయి.. ఎందుకంటే ఈగ్రామంలోనే ఇప్పటికే 23 మంది క్యాన్సర్ బారిన పడడం గమనార్హం. ఇంకా సుమారు 200 మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు సమాచారం. అయితే అధికారులు ఇంకా అధికారికంగా దృవీకరించకపోయినప్పటికీ తూర్పు గోదావరి జిల్లా వైద్యశాఖ, కాకినాడ నుంచి వచ్చిన ప్రత్యేక వైద్య బృందాలు సారధ్యంలో గ్రామంలో 32 బృందాలుగా సర్వే చేస్తున్నారు.. అయితే ఇప్పటికే గ్రామంలో 23 మంది క్యాన్సర్ చికిత్సలో ఉండగా మరికొంత మందికి ఈ వ్యాధి ఉందన్న సమాచారంతో గ్రామంలో తీవ్ర భయాందోళన పరిస్థితి నెలకొంది.. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గ పరిధిలోకి వచ్చే భలభద్రపురం గ్రామంలోనే గ్రాసిమ్ కెమికల్ ఇండస్ట్రీతో పాటు ఇతర పరిశ్రమలున్నాయి.. వీటినుంచి వెలువడే కాలుష్య వల్లనే గ్రామంలో ఈ భయంకర పరిస్థితులు నెలకొన్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు భూగర్భంలో డంపింగ్ చేయడం వల్ల భూగర్భజలాలు కాలుష్యకాసారాలుగా మారుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. బలభద్రపురం గ్రామంలో సుమారు 10 వేల మంది జనాభా ఉండగా ఎవ్వరిని కదిపినా క్యాన్సర్ కలవరం స్పష్టంగా కనిపిస్తోంది.. ఏప్రిల్ 2022లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలభద్రపురం శివారు ప్రాంతంలో గ్రాసిమ్ ఇండస్ట్రీను ప్రారంభించారు.. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బలభద్రపురంలో క్యాన్సర్ కోరలు చాస్తోందని తన ప్రసంగంలో ప్రస్తావించారు. దీనిపై వైద్యఆరోగ్యశాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేకపోతే ఇప్పటికే గ్రామంలో చాలా మంది క్యాన్సర్ బారిన పడ్డారని, మరింత మందికి ఈ వ్యాధి ఉండే అవకాశం లేకపోలేదని, గ్రామంలో తక్షణ చర్యలు చేపట్టి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతోపాటు క్యాన్సర్ కారకాలను గుర్తించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు వైద్యఆరోగ్యశాఖ మంత్రికి విన్నవించారు..

చర్యలకు ఉపక్రమించిన ఆరోగ్యశాఖ

తూర్పుగోదావరి జిల్లా బలభద్రపురంలో క్యాన్సర్ కేసుల కలకలంపై రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. బలభద్రపురంలో అత్యధిక క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని అనపర్తి ఎమ్మెల్యే అసెంబ్లీలో పేర్కొన్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. దీంతో వెంటనే 31 మెడికల్ టీమ్ లను అక్కడికి పంపామన్నారు.నాన్ కమ్యూనకబుల్ 3.0 సర్వేలో భాగంగా నాన్ కమ్యూనకబుల్ డిసిజ్ క్యాన్సర్ స్క్రీనింగ్ మొదలు పెట్టామని వెల్లడించారు. ఇప్పటివరకు కోటి 93 లక్షల మందికి స్క్రీనింగ్ నిర్వహించగా వీరిలో లక్ష 45వేల 649 మంది వేర్వేరు క్యాన్సర్లతో భాదపడుతున్న అనుమానిత కేసులు వచ్చాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు."బలభద్రపురానికి సంబంధించి 10800 మంది జనాభాలో 3500 ఇళ్లు ఉన్నాయి. వీరిలో 2803 ఇళ్ల వద్దకు వెళ్లి 8830 మందికి పరీక్షలు చేయగా 38 కేసులు బయటపడ్డాయి. దీనిలో గతంలో క్యాన్సర్ ఉన్న కేసులు ఉన్నాయి. భారత్ లో 14 లక్షల 13 వేల కొత్త కేసులు వచ్చాయి. లక్ష జనాభాకు 367 మంది అంటే 10 వేలు జనాభా ఉన్న బలభద్రపురంలో 32 కేసులు ఉన్నాయి.అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాం. ఆయన అసెంబ్లీలో మాట్లాడటంతో మీడియాలో హైలెట్ అయ్యి అందరికీ తెలిసింది. అనపర్తి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుంటే లక్షా 19వేల మందికి స్క్రీనింగ్ చేయగా 736 సస్పెక్టెడ్ కేసులు వచ్చాయి. క్యాన్సర్ ట్రీట్ మెంట్ ను 2022-25 మధ్య ఎన్టీఆర్ వైద్య సేవ కింద లక్ష 13 వేల 363 మందికి చికిత్స చేశారు. బలభద్రపురంలో క్యాన్సర్ అనుమానిత కేసులు అసాధారణంగా పెరగలేదు. స్క్రీనింగ్ ట్రైన్డ్ సీహెచ్ సెంటర్లలో ఉండే వారు చేస్తారు. ఆశా వర్కర్లు కాదు" అని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

కృష్ణబాబు- ప్రిన్సిపల్ సెక్రటరీ, వైద్యారోగ్య శాఖ

క్యాన్సర్ ను కన్ ఫామ్ చేయడానికి చేసే పరీక్ష బయాప్సీ మాత్రమే. మిగిలిన పరీక్షలన్నీ రూలౌట్ చేయడానికే. కేజీహెచ్, గుంటూరు, కర్నూలులో క్యాన్సర్ ట్రీట్ మెంట్ సౌకర్యాలు ఉన్నాయి. తొలి స్టేజ్ లో డయాగ్నోజ్ చేస్తే లైఫ్ స్పాన్ ను పెంచుకోవచ్చు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాళ్లు కూడా ఓ టీంను బలభద్రపురం పంపారు. పర్యావరణ అంశాలు క్యాన్సర్ కు కారణం అంటే లంగ్స్, స్కిన్ ఎఫెక్ట్ కావాలి. ఆ తరహా క్యాన్సర్లు అక్కడ డయాగ్నోజ్ కాలేదు. ఇదే అంశంపై సీఎం కూడా రివ్యూ చేశారు.

# పవన్ ప్లాన్ పక్కాగానే ఉందే...



ఏలూరు, మార్చి 25, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యూహం అదేనా? పదే పదే చంద్రబాబు నాయుడును పదిహేనేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారని చెప్పడం వెనక కారణమేమై ఉంటుందన్న దానిపై ఆంధ్రప్రదేశ్ లో హాట్ టాపిక్ గా మారింది. ఆయన ఒక స్ట్రాటజీ ప్రకారమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ముందుచూపుతోనే ఈ కామెంట్స్ తరచూ చేయడం వెనక కూడా దూరదృష్టి ఉందని అంటున్నారు. చంద్రబాబు నాయుడు పట్ల తనకున్న అభిమానాన్ని పవన్ కల్యాణ్ చెబుతుంటే భవిష్యత్ లో తనకు టీడీపీ అనుకూలురు మద్దతు కూడా లభిస్తుందన్న కారణంతోనే చంద్రబాబు పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని పదే పదే కోరుతున్నారని చెబుతున్నారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు ఒక రకంగా టీడీపీ శ్రేణులకు, నేతలకు కూడా కొంత ఇబ్బందికరంగా మారాయని చెప్పాలి. ఎందుకంటే చంద్రబాబు తమ అధినేత అయినప్పటికీ వారంతా నారా లోకేశ్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. నారా లోకేశ్ ను ఉప ముఖ్యమంత్రిగా చేయాలన్న డిమాండ్ ఇటీవల కాలంలో ఊపందుకుంది. చిన్న స్థాయి నేతల నుంచి సీనియర్ నేతల వరకూ నారా లోకేశ్ ను ఉప ముఖ్యమంత్రిగా చేయాలని అంటున్నారు. అయితే అందుకు జనసేన క్యాడర్ నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నారా లోకేశ్ కు డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పదవి ఇవ్వడమేంటని సోషల్ మీడియాలో ప్రశ్నించారు.అయితే చంద్రబాబును పదే పదే పొగడటంతో పాటు ఆయనే పదిహేనేళ్లుగా ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకోవడం వెనక కూడా పవన్ కల్యాణ్ వ్యూహమేనంటున్నారు. తన వ్యాఖ్యలతో నారా లోకేశ్ డిప్యూటీ సీఎం పదవికి చెక్ పెట్టడమే కాకుండా, దరిదాపుల సమయంలో నారా లోకేశ్ ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించకూడదనే పవన్ కల్యాణ్ ఇలా చంద్రబాబును సీఎంగా కొనసాగాలంటున్నారన్న రాజకీయ విశ్లేషణలు మొదలయ్యాయి. దీనివల్ల టీడీపీ సానుభూతి పరులతో పాటు ఆ ఓటు బ్యాంకు కూడా తనకు భవిష్యత్ లో అండగా నిలుస్తుందన్న భావన ఆయనలో ఉందన్నారు. అందుకే చంద్రబాబు నాయుడుప పదిహేనేళ్ల సీఎం అంటూ పదే పదే వ్యాఖ్యలు చేస్తూ పవన్ టీడీపీలో కొందరి మైండ్స్ ను బ్లాంక్ చేస్తున్నారంటున్నారు. చంద్రబాబు నాయుడు కూడా పవన్ కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలకు ఖుషీ అవుతున్నారు. తనకు అండగా పవన్ కల్యాణ్ ఉంటారన్న నమ్మకంతో ఆయన జనసేనకు కూడా మంచి ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలున్నాయి. అదే సమయంలో నేతలు అక్కడకక్కడా ఇబ్బంది పెట్టినా పవన్ కల్యాణ్ అండ తనకు అవసరమని భావిస్తున్న చంద్రబాబు పవన్ కల్యాణ్ విషయంలోనూ భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీ పరంగా చర్యలు తీసుకునే అవకాశాలున్నాయి. దీంతో పాటు బీజేపీని కూడా టీడీపీతో కలసి ప్రయాణం చేసేందుకు పవన్ కల్యాణ్ ఉపయోగపడతారని, కూటమి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు వీలవుతుందన్న అంచనాల్లో చంద్రబాబు ఉన్నారని చెబుతున్నారు.


# శాపంగా మారిన సిన్సియారిటీ...

గుంటూరు, మార్చి 25, సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణకు ఇక మంత్రి పదవి దక్కే అవకాశాలు లేవు. ఎందుకంటే ఇప్పటికే కాపు సామాజికవర్గం కోటాలో అనేక మంది ఉండటంతో ఆయనకు ఈ టర్మ్ లో మంత్రిపదవి దక్కడం అనేది అసంభవమేనని చెప్పాలి. ఇటు జనసేన, అటు బీజేపీ, మరొకవైపు టీడీపీలోనూ కాపు సామాజికవర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎమ్మెల్సీ పదవుల విషయంలోనూ, మంత్రి పదవుల విషయంలోనూ కాపులకే ఈ మూడు పార్టీలు ఇప్పటికే ప్రాధాన్యత ఇచ్చాయి. దీంతో కన్నా లక్ష్మీనారాయణకు ఒకవేళ విస్తరణ జరిగినా మంత్రి పదవి దక్కే అవకాశం దాదాపు శూన్యమనే చెప్పాలి. ఎందుకంటే చంద్రబాబు కేబినెట్ లో ఇప్పటికే నలుగురు కాపు సామాజికవర్గానికి చెందిన వారుండటంతో పాటు నాగబాబుకు కూడా మంత్రి పదవి ఇస్తే ఐదుగురు అవుతారు. పవన్ కల్యాణ్, కందుల దుర్గేశ్ జనసేన నుంచి మంత్రి వర్గంలో ఉండగా, నిమ్మల రామానాయుడు, పొంగూరు నారాయణ టీడీపీ నుంచి ఉన్నారు. ఇటీవల ఎమ్మెల్సీ పోస్టుల్లోనూ జనసేన నాగబాబుకు అవకాశమివ్వగా, బీజేపీ అదే సామాజికవర్గానికి చెందిన సోము వీర్రాజుకు ఇచ్చింది. ఇక కేబినెట్ లో ఉన్న నిమ్మల రామానాయుడు,నారాయణలు ఇద్దరూ చంద్రబాబుకు అత్యంత ఇష్టులు.నమ్మకమైన నేతలు. వారిని కాదని మరొక కాపు సామాజికవర్గం నేతకు మంత్రి పదవి ఇచ్చే అవకాశం లేదు. అందుకే కన్నా లక్ష్మీనారాయణ కు మంత్రి పదవి దక్కే అవకాశాలు దాదాపు మూసుకుపోయినట్లేనని ఏపీ పాలిటిక్స్ తెలిసిన వారు ఎవరైనా చెప్పక తప్పదు. సీనియర్ మోస్ట్ నేత అయిన కన్నా లక్ష్మీనారాయణ కాంగ్రెస్ లో ప్రభుత్వం ఏర్పడినప్పుడల్లా గుంటూరు జిల్లా కోటా కింద మంత్రి అయ్యే వారు. సీనియారిటీ మాత్రమే కాకుండా సామాజికవర్గం కూడా అదనపు బలం అయి కన్నా లక్ష్మీనారాయణకు ప్రతిసారీ మంత్రి పదవి దక్కేది. కానీ ఈసారి పార్టీలు మారినా, అధికారంలోకి వచ్చినా ఫలితం కనిపించడం లేదు. కన్నా లక్ష్మీనారాయణ రాష్ట్ర విభజనకు ముందు కూడా మంత్రివర్గంలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. కానీ రెండేళ్ల తర్వాత ఆయనను పదవి నుంచి తొలగించడంతో మనస్తాపం పొందిన కన్నా లక్ష్మీనారాయణ టీడీపీలో చేరారు. కన్నా లక్ష్మీనారాయణ జనసేనలో చేరతారని అనుకున్నా అనూహ్యంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. కోడెల కుటుంబాన్ని కాదని సత్తెనపల్లి టిక్కెట్ ఇచ్చారు. ఇక అధికారంలోకి రాగానే తనకు మంత్రి పదవి గ్యారంటీ అనుకున్నారు. జిల్లా కోటాలోనూ... కానీ టీడీపీ కోటాలో దక్కించుకున్న ఇద్దరిలో నిమ్మల రామానాయుడు కాపు సామాజికవర్గమైనా మూడుసార్లు గెలిచి పార్టీకోసం అత్యంత నమ్మకంగా పనిచేశారు. పొంగూరు నారాయణను చంద్రబాబును వేరు చేసిచూడలేం. కాపు సామాజికవర్గంలో ఎక్కువ మంది నేతలుండటం వల్ల కన్నా లక్ష్మీనారాయణకు మంత్రి పదవి దూరమయిందనే అనుకోవాలి. ఆయన కూడా ఇక మంత్రి పదవి పై ఆశలు వదులుకున్నట్లే కనిపిస్తుంది. అందుకే పెద్దగా పార్టీలోనూ యాక్టివ్ గా ఈ మధ్యకాలంలో కనిపించడం లేదు. దీంతోపాటు గుంటూరు జిల్లా నుంచి నాదెండ్ల మనోహర్, నారా లోకేశ్ కేబినెట్ లో ఉండటంతో జిల్లా కోటాలోనూ అసాధ్యమనే చెప్పాలి. అందుకే కన్నాకు పాపం.. సీనియారిటీ కంటే సిన్సియారిటీ శాపంగా మారిందనే చెప్పాలి.

# నల్లమల్లలో అలా నడుచుకుంటూ...

కర్నూలు, మార్చి 25, నంద్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు ఈనెల 27 నుంచి 31 వరకు వైభవంగా జరగనున్నాయి ఈ నేపథ్యంలో దేవాదిదేవుడిని తనివితీరా దర్శించుకునేందుకు నల్లమల అడవి మార్గం గుండా కాలినడకన పాదయాత్రగా కన్నడ భక్తులు వేలాది తరలివస్తున్నారు. నల్లమల అంతా ఓంకారనాదంతో ప్రతిధ్వనిస్తోంది. ఉగాది పర్వదినం సమీపిస్తుండటంతో శ్రీ గిరి మల్లయ్యను ధ్యాన మల్లన్న తండ్రి అదుకో అంటూ ఆర్తితో పిలుస్తూ శ్రీగిరి కొండకు చేరుకుంటున్నారు. నల్లమల అరణ్యం గుండా కాలినడకన వస్తున్న వారికి దేవస్థానం పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించింది. ఆత్మకూరు సమీపంలోని వెంకటాపురం గ్రామం వద్ద మంచినీటి సౌకర్యం గతం కంటే బాగుందని అయితే అటవీ మార్గం మధ్యలో కొద్దిగా ఇబ్బంది ఉన్న ఏర్పాట్లు బాగున్నాయని కన్నడ భక్తులంటున్నారు. నల్లమల బాటలన్నీ మల్లన్న సన్నిధి వైపే కన్నడ భక్తుల భజనలతో మార్మోగుతున్న శ్రీశైలం మరోపక్క వైద్య సదుపాయాలు బాగున్నాయని అడవి మార్గంలో బీమకొలను మీదుగా కొండెక్కి కన్నడిగులు పాదయాత్రగా నడుచుకుంటూ వస్తున్న నేపద్యంలో దేవస్థానం అధికారులు లక్షలు ఖర్చుపెట్టి కాలినడకన నల్లమల నుంచి వచ్చే కన్నడ భక్తులకు వైద్య సౌకర్యాలు కల్పించారు.పాదయాత్ర భక్తుల కోసం అడవిమార్గంలో రాళ్లు రప్పలు లేకుండా కాలినడకన వచ్చే భక్తులకు







ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారి వెంట ట్రాక్టర్లతో నీరు చల్లుతున్నారు. భక్తులకు మార్గమధ్యలో దేవస్థానం సహకారంతో స్వచ్చంద సేవకర్తలతో అన్నదాన ఏర్పాటు చేశారు. కన్నడ భక్తులు శ్రీశైలం శ్రీ భ్రమరాంబికాదేవిని తమ ఇంటి ఆడపడుచుగా భావించి ఆడపడుచును తనివితీరా చూసేందుకు ఎండను సైతం లెక్కచేయకుండా మండుటెండలో ఎంతో భక్తి శ్రద్ధలతో వెంకటాపురం నుంచి దట్టమైన అటవీప్రాంతంలో సుమారు 40 కిలోమీటర్లు నడుచుకుంటున్న వస్తున్నారు.

# మాజీ ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ

గుంటూరు, మార్చి 25, చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడదల రజని, నరసరావుపేట టిడిపి ఎంపీ లావు కృష్ణదేవరాయలు మధ్య పరస్పర ఆరోపణలు జోరుగా సాగుతున్నాయి. వైసీపీలో హయాంలో ఆరోగ్యశాఖ మంత్రిగా మొన్న విడదల రజిని తన నియోజకవర్గంలో స్టోన్ క్రషర్స్ యజమానుల నుంచి డబ్బులు వసూలు చేశారంటూ ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ంఅః కేసులు నమోదు చేసింది. రేపో మాపో విడదల రజని అరెస్టు తప్పదు అంటూ ప్రచారం జరుగుతోంది. దీనిపై భగ్గుమన్న రజని టిడిపి నేతలపై ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా ప్రస్తుత నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు తనపై కక్ష కట్టారంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. స్థానికంగా ఉన్న స్టోన్ క్రషర్ యజమాని నుండి రెండు కోట్లకు పైగా డబ్బులు వసూలు చేశారనేది ఆమెపై ఉన్న ఆరోపణ.మాజీ మంత్రి విడదల రజని చేసిన ప్రధాన ఆరోపణ తన కుటుంబాన్ని ప్రస్తుత ఎంపీ లావు కృష్ణదేవరాయులు టార్గెట్ చేశారని తన ఫోన్ కాల్ డేటాను సేకరించే ప్రయత్నం కూడా గతంలోనే చేశారని జర్మనీలో ఉంటున్న తన మరిది ని కూడా కేసుల్లో ఇరికించే కుట్ర జరుగుతుందని. నిజానికి ఒకప్పుడు కృష్ణదేవరాయలు కూడా వైసిపి ఎంపిగానే ఉండేవారు. అప్పటినుంచే వారిద్దరి మధ్య విభేదాలు ఉన్నాయి. 2020లో గురజాల పోలీస్ స్టేషన్లో తనకు అవమానం జరిగిందని దాని వెనక అప్పటి వైసీపీ ఎంపీ కృష్ణదేవరాయల అధికార దుర్వినియోగం ఉందని రజని ఆరోపించారు. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలు నేపథ్యంలో కృష్ణదేవరాయలు టిడిపిలోకి రావడం నరసరావుపేట ఎంపీగా గెలుపొందడం జరిగిపోయింది. మరోవైపు వైసీపీ ఓటమి పాలయ్యింది. అప్పటినుంచి తనను కేసుల్లో ఇరికించే కుట్రలు ఎక్కువ అవుతున్నాయని విడదల రజని ఆరోపిస్తున్నారు. తనపై విడదల రజని చేసిన ఆరోపణలకు ఢిల్లీలో ఎంపీ లావు కృష్ణ దేవరాయలు కౌంటర్ ఇచ్చారు. తనకు బూతులు రావని, మాజీ మంత్రి రజినీలా అబద్దాలు ఆడడం రాదని ఆయన అన్నారు. రజిని కాల్ డేటా సేకరించి ప్రయత్నం తాను చేయలేదని తన ఇంట్లో కూడా మహిళలు ఉన్నారని వాళ్ళకో న్యాయం రజనీ కో న్యాయం అంటూ ఉండదని చెప్పుకొచ్చారు. రజనీ మాటలు వెనక ఎవరున్నారో తనకు తెలుసని చెప్పిన కృష్ణదేవరాయలు ఎవరో స్టోన్ క్రషర్ యజమాని ఇచ్చిన కంప్లైంట్ కు తనకు సంబంధం ఏంటని అన్నారు. తమ చాలా ఏళ్లుగా విద్యాసంస్థలు నడుపుతున్న ప్రభుత్వం నుంచి భూమిని తీసుకున్న సందర్భమే లేదని అన్నారు. పది రోజుల క్రితం విడదల రజని ఒక మధ్యవర్తి ద్వారా కేసులు నుంచి తనని తప్పించమని రాయబారం నడిపిన మాట వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. స్టోన్ క్రషర్ యజమాని నుండి తీసుకున్న డబ్బులు తిరిగి ఇచ్చేస్తానని చెప్పిన మాట నిజమో కాదో రజిని చెప్పాలని ఆయన అన్నారు.చేసిందంతా చేసి ఇప్పుడు ఇలా తనపై విమర్శలు చేయడం కరెక్ట్ కాదని చట్టం తన పని తాను చేసుకు పోతుందని కృష్ణదేవరాయలు మాజీ మంత్రికి కౌంటర్ ఇచ్చారు. తను వైసీపీ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా ఎవ్వరి పైనా ఎలాంటి విమర్శలు చేయలేదని తనను అనవసరంగా రెచ్చగొట్టొద్దని ఆయన స్పష్టం చేశారు. మరి రానున్న రోజుల్లో ఈ వివాదం ఇంకెన్ని టర్న్లు తీసుకుంటుందో చూడాలి.

# కర్నూలు మేయర్ పీఠంపై కన్ను

కర్నూలు, మార్చి 25,కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ లో రాజకీయం రసవత్తరంగా మారబోతోంది. మేయర్ పీఠంపై కన్నేసిన టీడీపీ త్వరలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. మార్చి 19తో మేయర్ పదవీ కాలం నాలుగేళ్లు పూర్తి కావడంతో ప్రస్తుత మేయర్ పై అవిశ్వాసం పెట్టే దిశగా టీడీపీ వ్యూహాలు రచిస్తోంది. ఇక కర్నూలు మేయర్ కార్పొరేషన్ లో 52 కార్పొరేటర్లకు గాను ప్రస్తుతం టీడీపీకి ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిపి 24 మంది సభ్యులు ఉన్నారు.గతంలో 52 లో 43 డివిజన్లు గెలిచిన వైసీపీ.. మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. అయితే ఇటీవల ఆరుగురు కార్పొరేటర్లు టీడీపీతో టచ్ లో ఉన్నట్లు సమాచారం. దీంతో ఈ ఆరుగురు వైసీపీకి దూరమైతే ఆ పార్టీ సంఖ్యా బలం 37కి పడిపోనుంది. ఈ క్రమంలో మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు టీడీపీ పావులు కదుపుతోంది. పీఠాన్ని కోల్పోకుండా ఉండేందుకు వైసీపీ వ్యూహాలు రచిస్తోంది.కర్నూలు నగర మేయర్ పదవీ కాలం నాలుగేళ్లు పూర్తైంది. దీంతో టీడీపీ కూటమి మేయర్ పీఠాన్ని దక్కించుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. మేయర్ గా బీవై రామయ్య పీఠాన్ని కైవసం చేసుకునేందుకు కూటమి సన్నద్ధమైంది. మూడు నియోజకవర్గాలకు సంబంధించిన కార్పొరేటర్లు కర్నూలు నగరానికి ఉన్నారు.మొత్తం 52 కార్పొరేటర్లు ఉన్నారు. 36 మంది కర్నూలు నగరానికి సంబంధించిన వారు, 16 మంది పాణ్యం నియోజకవర్గం, ముగ్గురు కోడుమూరు నియోజకవర్గానికి చెందిన వారు ఉన్నారు. ఎక్స్ అఫిషియో సభ్యులుగా ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ ఉన్నారు. గతంలో 43 మంది కార్పొరేటర్లతో వైసీపీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. మేయర్ దింపేసి పీఠాన్ని దక్కించుకోవాలని కూటమి చూస్తోంది. 28 మంది కార్పొరేటర్ల బలం ఉంటే మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. అందులో భాగంగానే మేయర్ సీటుపై టీడీపీ కన్నువేసింది

# వైకాపా నేత ఇంటిపై దాడి

అనంతపురం,అనంతపురం జిల్లా గుత్తి పట్టణం లో టిడిపి నేతలు జక్కలచెరువు ప్రతాప్ వర్గం హల్చల్ సృష్టించారు. పట్టణంలోని వైసీపీకి చెందిన మాజీ ఎంపీపీ కోనా మురళీధర్ రెడ్డి ఇంటి పై కర్రలు రాడ్లతో దాడి చేశారు. పలువురు స్థానికులు చూస్తుండ గానే వైసిపి నేత కోన మురళీధర్ రెడ్డి ఇంటిపై రాళ్లతో ఇంటి తలుపు లు అద్దాలు ధ్వంసం చేసి ఇంటి బయట ఉన్న కారుకు అద్దాలు పగలగొట్టి ధ్వంసం చేసి హల్చల్ చేశారు. అంతటితో ఆగకుండా ఎవరైనా చూసినట్లు చెప్తే చంపే స్తామంటూ స్థానికులు బెదిరించి నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన సమయంలో ఇంటి యజమాని ఇంటిలో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.అయితే ఘటన జరగక మునుపే గుత్తి సీఐ వెంకటేశ్వర్లు ఇంటికెళ్లొద్దంటూ వైసీపీ నేతను హెచ్చరించడం సీఐ చెప్పిన కాసేపటి తర్వాతే టిడిపినేతలు ఇంటిపై దాడి చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. అదేవిధంగా జక్కలచెరువు ప్రతాప్ వర్గం పెద్ద ఎత్తున భూములను కబ్జాలు చేస్తూ చెరువుల్లో అక్రమం గా ఇసుకను తరలించడం మండల పరిధిలో పెద్ద ఎత్తున పేకాట స్థావ రాలను కూడా ఏర్పాటు చేసినట్లు అనేక ఆరోపణలు కూడా ఉన్నాయి వీటిని దృష్టిలో ఉంచుకొని గొడవల ను నివారించాల్సిన గుత్తి సీఐ వైసీపీ నేతను బెదిరించడం ప్రజల్లో తీవ్ర చర్చనీయంశంగా మారింది. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక ప్రెస్ మీట్ లలో కూడా టిడిపి నేతలు ఎక్కడైనా రౌడీయిజానికి పాల్పడితే అలాంటి వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించడం జరిగింది.

# జుట్టు రాలడానికి అసలు కారణం ఇదే? వారంలో ఎన్ని సార్లు తలస్నానం చేయాలో తెలుసా?



తలస్నానం మన శరీర శుభ్రతకు, ఆరోగ్యానికి ముఖ్యమైది. ఇది జుట్టు ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. అయితే, వారానికి ఎన్ని సార్లు తలస్నానం చేయాలి? రోజూ చేయాలా? లేక తక్కువగా చేయాలా? అనే సందేహం చాలా మందిలో ఉంది. అయితే వ్యక్తిగత జీవనశైలి, వ్యక్తిగత జుట్టు రకం, తల చర్మ పరిస్థితి, ఆరోగ్య పరిస్థితి, వాతావరణం, జుట్టు రకాన్ని బట్టి మారవచ్చు. కొంత మందికి రోజూ తలస్నానం చేయడం అవసరం అయితే, మరికొందరికి వారానికి 2-3 సార్లు సరిపోతుంది తలస్నానం ఎంతవరకు అవసరం? జుట్టు ఆరోగ్యంగా, మెరిసేలా, ఒత్తుగా పెరగాలంటే సరైన షాంపూ ఫ్రీక్వెన్సీ పాటించడం అవసరం. ఎక్కువసార్లు తలస్నానం చేయడం వల్ల తలకు అవసరమైన సహజ తేమ పోయి, జుట్టు పొడిబారే అవకాశం ఉంది. తక్కువసార్లు చేస్తే చెమట, పొడిబారడం, వేళ్ళ మధ్య ధూళి చేరడం వల్ల జుట్టు నష్టాన్ని ఎదుర్కోవాల్సి రావచ్చు. జుట్టు రకాన్ని బట్టి తలస్నానం ఆయిల్ స్కాల్ప్ ఎక్కువ ఉన్నవారు వారానికి 3-4 సార్లు తలస్నానం చేయాలి.ఎక్కువ తైలం ఉత్పత్తి అయ్యే తల చర్మం ఉన్నవారు రోజువారీగా చేయడం మంచిది. తక్కువ కెమికల్స్ ఉన్న జెంటిల్ షాంపూ ఉపయోగించడం మంచిది. పొడిబారిన జుట్టు వారానికి 1-2 సార్లు మాత్రమే తలస్నానం చేయాలి. ఎక్కువసార్లు చేస్తే తల చర్మం తేమ కోల్పోయి, జుట్టు నరుసులు సులభంగా విరిగిపోవచ్చు. తేమను కాపాడే హెర్బల్ లేదా నేచురల్ షాంపూలు వాడాలి. మిశ్రమ జుట్టు ఇలాంటి వారు వారానికి 2-3 సార్లు తలస్నానం చేయడం సరిపోతుంది. తల చర్మం చిట్లకుండా ఉండటానికి కండిషనర్ వాడటం మంచిది. క్లోరీన్ లేదా ధూళి ఎక్కువగా ఉన్నవారు స్విమ్మింగ్ చేసే వ్యక్తులు తర్వాత వెంటనే తలస్నానం చేయాలి. ధూళి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పనిచేసే వారు వారానికి 3-4 సార్లు తలస్నానం చేయడం మంచిది. వాతావరణాన్ని బట్టి తలస్నానం చేయాలి. ముఖ్యంగా వేసవి కాలంలో చెమట ఎక్కువగా వదులుతుండటంతో వారానికి 3-4 సార్లు చేయడం మంచిది. చలికాలంలో జుట్టు పొడిబారకుండా ఉండేందుకు వారానికి 1-2 సార్లు మాత్రమే చేయడం ఉత్తమం. తలస్నానంపై అపోహలు రోజూ తలస్నానం చేయడం తప్పు కాదు కానీ, హార్ష్ షాంపూలను వాడితే తల చర్మం పొడిగా మారుతుంది. అంతే కాదు ఎక్కువ నీళ్లతో తలస్నానం చేయడం వల్ల జుట్టు ఎక్కువగా రాలిపోతుందనుకోవడం అపోహ మాత్రమే. సరైన షాంపూ, కండిషనర్ ఉపయోగించుకుంటే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఎక్కువగా చెమట పడే వారికి తలస్నానం తప్పనిసరి. కంట్రోల్ చేసే సూపర్ ఫుడ్ ఇదే.. ఇక టాబ్లెట్స్ పక్కన పెట్టేయండి!" తలస్నానం చేయడం ఎలా? తలస్నానం చేసేముందు కనీసం 30 నిమిషాల ముందు తైలాభ్యంగం చేయడం మంచిది. వేడి నీటితో తలస్నానం చేయకూడదు, గోరువెచ్చని నీరు ఉపయోగించాలి. కడిగిన తర్వాత మృదువైన టవల్‌తో తడిమి, జుట్టును తక్కువ వేడి గాలితో ఆరనివ్వాలి. హెయిర్ డ్రైయర్ ఎక్కువగా ఉపయోగించడం వల్ల జుట్టు బలహీనపడవచ్చు. తలస్నానం చేసిన తర్వాత సున్నితమైన హెర్బల్ హెయిర్ ఆయిల్ అప్లై చేయడం మంచిది. జుట్టు రకం, వాతావరణం, జీవనశైలి ఆధారంగా తలస్నానం ఫ్రీక్వెన్సీ మారుతుంది. అయితే జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే షాంపూ ఎంపిక, తేలికపాటి ఆయిల్ మసాజ్, తగినంత నీరు తాగడం, సమతుల్య ఆహారం తీసుకోవడం అవసరం. మందులు కలిగిన షాంపూలకు బదులుగా సహజమైన హెర్బల్ ఉత్పత్తులు ఉపయోగించడం ఉత్తమం. మీ తల చర్మానికి తగ్గట్టు షాంపూ ఎంపిక చేసుకుని, తగిన సమయంలో తలస్నానం చేయడం ఆరోగ్యకరం!

# బీపీని కంట్రోల్ చేసే సూపర్ ఫుడ్ ఇదే.. ఇక టాబ్లెట్స్ పక్కన పెట్టేయండి!

, లేదా ఫాక్స్ నట్స్ అనేది లోటస్ సీడ్స్ నుంచి తయారయ్యే పోషకాహారంతో నిండిన చిరుతిండిగా పరిగణించబడుతుంది. ఇది భారతీయ ఆహారపద్ధతిలో ప్రత్యేకమైన స్థానం సంపాదించింది. ముఖ్యంగా ఆయుర్వేదం మరియు యోగిక్ డైట్ లో మఖానా ఒక సూపర్ ఫుడ్‌గా ప్రాచుర్యం పొందింది. ఈ ఆకారం తక్కువ క్యాలరీలు, అధిక ప్రోటీన్, మంచి ఫైబర్, మరియు యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంది. మఖానా తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి, వాటిలో రక్తపోటును నియంత్రించడం కూడా ఒకటి. అధిక రక్తపోటుతో బాధపడుతున్నవారికి ఇది మంచి సహాయకారక ఆహారంగా సూచించబడుతుంది. రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది: మఖానాలో పొటాషియం అధికంగా, సోడియం తక్కువగా ఉంటుంది. అధిక రక్తపోటును తగ్గించడానికి, పొటాషియం కీలక పాత్ర పోషిస్తుంది. ఇది రక్తనాళాలను విస్తరింపజేసి, బ్లడ్ ప్రెజర్ నియంత్రణ లో సహాయపడుతుంది. అధిక సోడియం కలిగిన ఆహారాలను తగ్గించి, పొటాషియం అధికంగా ఉన్న మఖానా వంటి ఆహారాలను తీసుకుంటే హైపర్‌టెన్షన్ నియంత్రణలో ఉంటుంది. మఖానా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు ఉ ఫ్లేవనాయిడ్లు ఉండటంతో గుండెకు మేలుచేస్తుంది. అధిక రక్తపోటు గుండె సంబంధిత వ్యాధులకు ప్రధాన కారణం, కాబట్టి మఖానా తినడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. డయాబెటీస్ నియంత్రణ: మఖానాలో లో గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహంతో బాధపడుతున్నవారు దీన్ని స్వల్ప మోతాదులో తీసుకుంటే ఇన్సులిన్ రెసిస్టెన్స్ తగ్గుతుంది. తక్కువ క్యాలరీలు, ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల మఖానా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది పొట్ట నిండిన భావన కలిగించడంతో జంక్ ఫుడ్ తినే అలవాటు తగ్గుతుంది. మెటబాలిజాన్ని మెరుగుపరచడం వల్ల కొవ్వును త్వరగా కరుగించడానికి సహాయపడుతుంది. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: మఖానాలో అధికంగా యాంటీఆక్సిడెంట్లు ఉండటంతో టాక్సిన్లు బయటికి వెళ్లి మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తపోటును తగ్గించడం మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. హార్మోన్ల సమతుల్యత ఉ ఫెర్టిలిటీ మెరుగుదల మఖానాలో ఫైటోన్యూట్రియంట్లు ఉండటంతో హార్మోన్ల సమతుల్యతకు సహాయపడుతుంది. పురుషుల ఉ స్త్రీల ఫెర్టిలిటీ మెరుగుపరిచే గుణాలు మఖానాలో ఉన్నాయి. ఇది ఖఅూా సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. తగ్గిస్తుంది: మఖానాలో మెగ్నీషియం, కాల్షియం, మరియు ప్రోటీన్ ఎక్కువగా ఉండటంతో నరాల ఆరోగ్యాన్ని మెరుగుపరచి, మెదడు పనితీరును బలపరుస్తుంది. ఒత్తిడి, ఆందోళన , మూడ్ స్వింగ్స్ తగ్గించడానికి మఖానా మంచిది. అయితే రోజుకు 30-50 గ్రాముల మఖానా తీసుకోవడం ఉత్తమం. రోస్టెడ్ మఖానా తినవచ్చు.దీనిలో బాదం, నేరేడు, మరియు తేనెతో కలిపి తీసుకోవచ్చు. సూప్స్, కర్రీలు, కీచడిలో ఉపయోగించవచ్చు. మఖానా పౌడర్ పాలలో కలిపి తీసుకోవచ్చు.



# కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!


సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు. అన్ని ఇంద్రియాలలోకి కళ్ళు చాలా ముఖ్యమైనవి. మనకు చూపు సరిగా ఉంటేనే ఏ పనైనా చేయగలుగుతాం. అటువంటి కళ్ళ విషయంలో ఎప్పుడూ నిర్లక్ష్యంగా ఉండడం మంచిది కాదు. కళ్ళ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే ఒక్కోసారి చూపుకే ప్రమాదం వస్తుంది. చాలామందికి ఒక్కోసారి చూపు మసక మసకగా కనిపిస్తూ ఉంటుంది. అందుకు ఎన్నో కారణాలు ఉంటాయి. కళ్ళు మసకబారటం వెనుక కారణాలు చూపు మసక సమస్య ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. అసలు ఎందుకు కళ్ళు మసకబారతాయి అంటే.. అనేక కారణాలతో కళ్ళు మసకబారే సమస్య వస్తుంది. కళ్ళల్లో శుక్లాలు ఉన్నా, గ్లోకోమా వంటి సమస్యలతో బాధపడుతున్న, మయోపియా, హైపర్ మెట్రోపియా వంటి కంటి సమస్యల వల్ల కళ్ళు మసకబారుతాయి. అంతేకాదు డయాబెటిస్ బాధితులకు కళ్ళు మసకబారే సమస్య వస్తుంది. డయాబెటిస్ కంటిలోని రక్తనాళాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల కూడా చూపు మసకబారుతుంది. మందులు, ఈ లోపాలతోనూ కళ్ళు మసకబారే సమస్య అంతేకాదు అధిక రక్తపోటు కంటినరాలను దెబ్బతీస్తుంది. దీని వల్ల కూడా చూపు మసకబారుతుంది. ఇక మనం ఉపయోగించే కొన్ని రకాల మందులు కళ్ళు మసకగా కనిపించేలా చేస్తాయి. ఈ సమయంలో వెంటనే డాక్టర్ ను సంప్రదిస్తే మంచిది. అంతేకాదు విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఈ వంటి కొన్ని విటమిన్ల లోపం వల్ల కూడా కళ్ళు మసక బారుతాయి. కంటి చూపు తగ్గటం వెనుక ఈ సమస్యలు కొంతమంది శరీరంలో నీటి శాతం తగ్గడం వల్ల కూడా కళ్ళు మసకగా కనిపిస్తాయి. అందుకే నీళ్లు ఎక్కువగా తాగాలి. కళ్ళ చూపు మందగించటం వెనుక ఇంకా ఎన్నో కారణాలు ఉంటాయి. చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడుతూ ఉంటారు. తగినంత నిద్ర లేకపోవడం వల్ల కూడా కళ్ళు మసకగా కనిపిస్తాయి.



# రోటి పచ్చళ్ళలో ఫుల్ పోషకాలు.. రోటి పచ్చళ్ళతో ఆరోగ్య ప్రయోజనాలివే!



చాలామంది పచ్చళ్ళు తినడాన్ని ఇష్టపడతారు. ప్రతిరోజు భోజనంలో పచ్చడి లేనిదే వాళ్లకి భోజనం పూర్తికాదు. బయట హోటల్లో భోంచేసినా కూడా కచ్చితంగా పచ్చళ్ళ కోసం వెతుక్కుంటూ ఉంటారు. అయితే పచ్చళ్ళు తినడం మంచిదేనా? ఎటువంటి పచ్చళ్ళు తినాలి? పచ్చళ్ళు తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమైనా ఉన్నాయా? అనేవి ప్రతి ఒక్కరు కచ్చితంగా తెలుసుకోవాలి. రోటి పచ్చళ్ళతో ఆరోగ్యం మన భారతీయ వంటలలో పచ్చళ్లకు ప్రత్యేక స్థానం ఉంది. పచ్చళ్ల ద్వారా మన శరీరానికి కావలసిన పోషకాలు అందుతాయి. అందుకే వారంలో కనీసం మూడు సార్లు ఏదో ఒక పచ్చడిని ఆహారంలో భాగంగా చేసుకోవాలని చెబుతారు. అయితే నిలువ పచ్చళ్ల కంటే రోటి పచ్చళ్ళతో ఆరోగ్యం బాగుంటుందని రోటి పచ్చళ్ళు మన శరీరానికి కావాల్సిన పోషకాలను ఇస్తాయని చెబుతున్నారు పోషకాహార నిపుణులు రోటి పచ్చళ్ళు ఇలా చేసి తింటేనే బాగుంటుంది అయితే రోటి పచ్చళ్లను చేసుకునే వారు మిక్సీలు, వెట్ గ్రైండర్లలో కాకుండా రోట్లోనే దంచుకుని చేసుకుంటే బాగుంటుంది. రోట్లో దంచి చేసిన పచ్చళ్ళ లో ఆయా కూరగాయలకు సంబంధించిన పోషకాలన్నీ నిక్షిప్తమై ఉంటాయి. రోట్లో చేసిన పచ్చడిని తినడం వల్ల ఆ పదార్థాలలో ఉన్న సుగుణాలన్నీ మన శరీరానికి అందుతాయి. రుచి కూడా అద్భుతంగా ఉంటుంది. రోటి పచ్చళ్ళు తింటే ఈ ప్రయోజనాలు ఇక రోటి పచ్చళ్లను తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే రోటి పచ్చళ్ళు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగు పరుస్తాయి.తద్వారా శరీరంలోని కణాలు రక్తంలోని గ్లూకోస్ ను మరింత సమర్థంగా ఉపయోగించుకుంటాయి. థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు విపరీతమైన అలసటకు గురవుతారు. అటువంటివారు రోటి పచ్చళ్ళు తినడం వల్ల ఆ అలసట దూరమవుతుంది. రోటి పచ్చళ్ళతో ఆరోగ్యం అజీర్తి వంటి సమస్యలతో బాధపడేవారికి రోటి పచ్చళ్ళు మంచి ప్రత్యామ్నాయంగా కనిపిస్తాయి. ఇవి జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. రోటి పచ్చళ్లను తినడం వల్ల మన శరీరంలో విటమిన్ డి, విటమిన్ బి 12 వంటి లోపాలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యానికి రోటి పచ్చళ్ళు ఎంతగానో ఉపయోగపడతాయి. కొలెస్ట్రాల్ తో బాధపడేవారు రోటి పచ్చళ్ళతో చెడు కొలెస్ట్రాల్ బారి నుండి కాపాడుకోవచ్చు .' రోటి పచ్చళ్ళలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలం రోటి పచ్చళ్ళ కోసం ఉపయోగించే ఆకుకూరలు, కూరగాయలు, వెల్లుల్లి, అల్లం వంటి వాటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండడం వల్ల ఇవి మన శరీరానికి కావలసిన మంచి కొవ్వును ఇచ్చి చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. అయితే రోటి పచ్చళ్లను తినేవారు అందులో కాస్త ఉప్పుకారాలు తక్కువ వేసుకుని తింటే మంచిది. ఇక ప్రెగ్నెన్సీ కోసం ప్లాన్ చేసుకునేవారు సంతానలేమి సమస్యలతో బాధపడే వారు కూడా రోటి పచ్చళ్లను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.




# నితిన్ 'రాబిన్ హుడ్' సెన్సార్ టాక్.. ఇది మ్యాటర్!




యూత్‌ఫుల్ మాస్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న 'రాబిన్ హుడ్' మూవీ ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయిపోయింది. నితిన్, శ్రీలీల జంటగా తెరకెక్కిన ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహించాడు. 'భీష్మ' సినిమా తర్వాత వీరి కాంబినేషన్‌లో వస్తుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా ట్రైలర్, టీజర్, సాంగ్స్ అన్నీ సూపర్ హిట్ టాక్ తెచ్చుకోవడంతో ఈ సినిమా మీద హై బజ్ క్రియేట్ అయింది. ప్రమోషన్స్ పరంగా ఈసారి మూవీ టీమ్ కొత్త స్ట్రాటజీ ఎంచుకుంది. అంతర్జాతీయ క్రికెటర్ డేవిడ్ వార్నర్‌ను సినిమాలో గెస్ట్ రోల్‌లో చూపిస్తూ, ఓ ప్రత్యేక లుక్, చిన్న క్లిప్ ద్వారా సినిమాకు ఫుల్ అటెన్షన్ తెచ్చారు. ట్రైలర్ రిలీజ్ సమయంలోనూ వార్నర్ హాజరై సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఇదే అంశాన్ని క్యాష్ చేసుకునేలా ప్రమోషన్ ప్లాన్ చేశారు. క్రికెట్ ఫ్యాన్స్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా ఆకట్టుకునేలా ఈ సినిమా ప్రచార కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇదిలా ఉండగా, తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు u/a సర్టిఫికెట్ జారీ చేసింది. అంతేకాదు, ఈ సినిమా రన్ టైమ్ రెండు గంటల 36 నిమిషాలు ఉండగా, కమర్షియల్ ఎంటర్టైనర్‌కు ఇది బాగా సరిపోతుందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. సెన్సార్ టాక్ ప్రకారం ఫస్ట్ హాఫ్ లో హై వోల్టేజ్ సీన్స్ తో, కామెడీ ప్రధానంగా ఉండగా, రెండో భాగంలో టర్నింగ్ పాయింట్స్, ట్విస్ట్‌లు ప్రేక్షకులను బాగా ఎంగేజ్ చేస్తాయని తెలుస్తోంది. నితిన్, వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్‌ల మధ్య వచ్చే కామెడీ ఎపిసోడ్‌లు ఆడియన్స్‌ని థియేటర్‌లో ఓ పక్క నవ్విస్తూ మరో పక్క మాస్ ఫీల్ ఇస్తాయని తెలుస్తోంది. ముఖ్యంగా ఈ సినిమా స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉండనుందని ట్రేడ్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. నితిన్ క్యారెక్టర్‌లో వేరియేషన్స్, గెటప్స్, ఎమోషన్స్, యాక్షన్, కామెడీ అన్నీ సమపాళ్లలో ఉండటంతో ఓ పక్క కమర్షియల్ సటిస్ఫాక్షన్, మరోపక్క ఫ్రెష్‌నెస్ ఉంటుందని అంటున్నారు. ఇక డేవిడ్ వార్నర్ ఎంట్రీ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అతను వచ్చే సన్నివేశం కాస్త అనూహ్యంగా ఉండి, ప్రేక్షకుల్లో అలర్ట్ క్రియేట్ చేసేలా ఉంటుందని టాక్. అలాగే శ్రీలీల ఈ సినిమాలో చేసిన పాత్ర, డాన్స్‌లు, కామెడీ టైమింగ్ మరోసారి ఆమె టాలెంట్‌ను హైలైట్ చేస్తాయని సమాచారం. జివి ప్రకాష్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం సినిమాకి మరింత బలంగా నిలుస్తుందట. ఇప్పటికే విడుదలైన పాటలు యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌తో ట్రెండ్ అవుతున్నాయి. మొత్తంగా సెన్సార్ టాక్, ఇండస్ట్రీలో ఉన్న బజ్ ప్రకారం చూస్తే 'రాబిన్ హుడ్' సినిమా నితిన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచే అవకాశా లున్నాయన్న చర్చ బలంగా సాగుతోంది. మార్చి 28న థియేటర్లలోకి రాబోతున్న ఈ సినిమా ఓపెనింగ్స్ మొదలుకొని, వసూళ్ల వరకూ ఓ రికార్డు బ్రేకింగ్ రన్‌కి సిద్ధంగా ఉందని స్పష్టమవుతోంది.

# శిష్యుడిని గురూజీ అంత భయపెట్టేస్తే ఎలా!



స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ ఇండస్ట్రీ శిష్యులు ఎవరు? అన్నది ఇంత వరకూ పెద్దగా హైలైట్ అవ్వలేదు. గురూజీ వద్ద పనిచేసి బయటకొచ్చి డైరెక్టర్లుగా ఫేమస్ అయింది కనిపించలేదు. చాలా మంది తమ గురువు ఎవరు? అంటే పూరి జగన్నాథ్ పేరో...సుకుమార్ పేరో చెబుతారు తప్ప త్రివిక్రమ్..రాజమౌళి పేర్లు మాత్రం పెద్దగా ఎవరూ చెప్పరు. ఇండస్ట్రీలో ఇది సహజమే. అయితే నేను గురూజీ శిష్యుడినే అంటూ ఓ ఫేమస్ డైరెక్టర్ వెలుగులోకి రావడం విశేషం. అతడే వెంకీ కుడుముల. 'ఛలో' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన వెంకీ కి ఇంత వరకూ ఫెయిల్యూర్ లేదు. చేసిన సినిమాలన్నీ మంచి విజయం సాధించాయి. కొత్త కాన్సెప్ట్ తో పాటు దాన్ని కమర్శియలైజ్ చేయడంలో తన ట్యాలెంట్ చూపిస్తాడు. అందుకే సక్సెస్ అయ్యాడు. 'రాబిన్ హుడ్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్దంగా ఉన్నాడు. అయితే ఇతడి కథల్లో..మాటల్లో కాస్త త్రివిక్రమ్ ఫ్లేవర్ కనిపిస్తుంది. అతడి ప్రభావం కొంత వరకూ ఉందని చాలా మందికి అనిపిస్తుంది. మరి ఇదెలా సాధ్యం అంటే? త్రివిక్రమ్ దర్శకత్వం వహించిన 'అఆ' సిని మాకి వెంకీ అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసిన విషయాన్ని వెంకీ రివీల్ చేసాడు. ఆ సమయంలో త్రివిక్రమ్ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నట్లు తెలిపాడు. అప్పటి నుంచి ఆయన తన గురువుగా మారారన్నారు. అప్పుడప్పుడు కలుస్తారట. అలా కలిసిన సమయంలో సినిమాలు ఎంత వరకూ వచ్చాయి? తప్ప కథల గురించి ఎప్పుడూ మాట్లాడుకోలేదుట. ఆయన దగ్గరకు వెళ్లాలంటే వెంకీకి కాళ్లు ఒణుకుతాయట. చిన్న పుడు స్కూల్ టీచర్ దగ్గరకు హోంవర్క్ తీసెకెళ్లేటప్పుడు ఎలా భయపడతామో అదే భయం త్రివిక్రమ్ ని కలిసినప్పుడు కలుగుతుందన్నాడు. ఆయన ముందు కథ చెప్పాలంటే టెర్రర్ అన్నాడు.

# మెగాస్టార్ తో సినిమా షాక్ ఇచ్చిన వెంకీ కుడుముల!



మెగాస్టార్ చిరంజీవి హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో ఓ చిత్రానికి సన్నాహాలు జరిగిన సంగతి తెలిసిందే. చిరంజీవికి వెంకీ స్టోరి వినిపించడం నచ్చడంతో ఆయన ఒకే చేయడం జరిగింది. దీంతో మెగాస్టార్ తదుపరి చిత్రం 157 లేదా 158వ చిత్రం వెంకీదే అవుతుందని వెలుగులోకి వచ్చింది. అప్పటికి రేసులో అనీల్ రావిపూడి లేడు. శ్రీకాంత్ ఓదెల కూడా లేడు. అయితే వాళ్లిద్దరు ఎంటర్ అయిన తర్వాత వెంకీ ప్రాజెక్ట్ గురించి మళ్లీ ఎలాంటి అప్‌డేట్ లేదు. 157వ చిత్రంగా అనీల్ చిత్రం పట్టాలెక్కు తుందని...158 గా శ్రీకాంత్ ప్రాజెక్ట్ ఫైనల్ అయింది. మరి వెంకీ పరిస్థితి ఏంటి? అంటే ఆయన నెంబర్ 159 అంటే? అసలు నెంబరే లేదు అన్న సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని స్వయంగా వెంకీ కుడుముల రివీల్ చేసారు. ప్రస్తుతం వెంకీ కుడుమల నితిన్ హీరోగా 'రాబిన్ హుడ్' చిత్రాన్ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఈ నెల 28న సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగానే మెగా ప్రాజెక్ట్ గురించిన విషయాలు పంచుకున్నారు. 'భీష్మ తర్వాత చిరంజీవితో తీయాలని ఓ కథ రాసాను. కథా ఆలోచన గురించి ఆయనకి చెప్పినప్పుడు బాగా నచ్చింది. చిరంజీవి అభిమానిని నేను. దీంతో ఆయనతో సినిమా అంటే అద్భుతంగా ఉండాలని చాలా అంశాల్ని జోడించి చాలా సమయం తీసుకుని స్క్రిప్ట్ సిద్దం చేసాను. కానీ ఆ కథలో ఆయనకి ఎక్కడో అసంతృప్తి కలిగింది. దాంతో మరో కథ రాసుకుని వస్తానని చెప్పాను. ఆ తర్వాత మళ్లీ ఆయన్ని కలవలేదు' అన్నారు. అలా ఆ ప్రాజెక్ట్ రద్దయినట్లు తెలుస్తోంది. ఇంకా ఈ సినిమా ఉందని మెగా అభిమానులు అనుకుంటున్నారు. మరి మళ్లీ మెగాస్టార్ ని డైరెక్ట్ చేసే ఛాన్స్ ఎప్పుడు తీసుకుంటాడో చూడాలి.



# శ్రీలీల ఊర మాస్..వొంగోబెట్టి వేస్తుంది!



టాలీవుడ్ డాల్ శ్రీలీల ఆన్ స్క్రీన్ అప్పిరియన్సే కాదు ఆఫ్ స్క్రీన్ అప్పిరియన్స్ అంతే అట్రాక్టివ్ గా ఉంటుంది. అమ్మడి చలాకీతనానికే బోలెడంత ఫాలోయింగ్ ఉంది. రష్మికా మందన్నా తర్వాత శ్రీలీల ఎనర్జీ, యాక్టివ్ నెస్ గురించే యువతలో అనునిత్యం చర్చ. శ్రీలీల తెలుగు అమ్మాయి కావడం అమ్మడికి మరింత కలిసొస్తుంది. తెలుగు ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యేలా అప్పుడప్పుడు ఊర మాస్ పంచ్ లు కూడా వదలుతుంటుంది. తాజాగా అమ్మడు మరోసారి అలాంటి పంచ్ తో కుర్రా ళ్లను ఆకట్టుకుంటుంది. ఓ ఈవెంట్ లో చదువుకునే సమయంలో ఎప్పుడైనా చిట్టీలు పెట్టారా? అంటే అలాంటివి చేస్తే అమ్మ వొంగో బెట్టి వాయించేస్తుందని కిలా కిలా నవ్వేసింది. దీంతో స్టేజ్ కిందనున్న కుర్రకారు కూడా ఒక్కసారిగా కిర్రెక్కి పోయారు. ఒక్కసారిగా ఈలలు ...కేకలు వేస్తూ మరింత జోష్ నింపారు. ఇలాంటి చలోక్తులు శ్రీలీలకు బాగా అలవాటైన పనే. ఎంతైనా తెలుగు పిల్ల కదా. శ్రీలీల మామ్ తో ఉండే విధానం గురించి చెప్పాల్సిన పనిలేదు. కూతురంటే అమితమైన గారం ఆ తల్లికి. శ్రీలీల హీరోయిన్ అయిన తర్వాత మామ్ కూడా ఎక్కువగా కనిపిస్తుంది. కుమార్తెతో పాటు తల్లి కూడా అప్పుడప్పుడు సినిమా ఈవెంట్లకు హాజరవుతున్నారు. శ్రీలీలను హీరోయిన్ గా చూడాలన్నది మామ్ కల. అందుకే చిన్ననాటి నుంచి డాన్సింగ్ లో ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. చదువును కూడా ఏ మాత్రం అశ్రద్ధ చేయలేదు. తల్లి పెద్ద డాక్టర్ కావడంతో కుమార్తెను కూడా డాక్టర్ చదవించింది. బెంగుళూరులో సొంత ఆసుపత్రులున్నాయి. కన్నడ సెలబ్రిటీలు ఎక్కువగా అదే ఆసుపత్రికి వెళ్తుంటారు. ఆ రకంగా కన్నడ నాట బాగా ఫేమస్ అయ్యారు.



# అర్థరాత్రి మెయిన్ రోడ్డుపై పడిపోయిన అక్రమ రేషన్ బియ్యం బస్తాలు



రామాయంపేట, మార్చి 25 : ఇవాళ తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు డీసీఎం వాహనంలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు. అర్థరాత్రి ఓ గుర్తుతెలియని డీసీఎంలో నుండి రేషన్ బియ్యం బ్యాగులు పడిపోయాయి. రామాయంపేట పట్టణ ప్రధాన రహదారిపై డీసీఎంలో నుండి ఆరు బస్తాలు పడిపోయిన సంఘటన కలకలం రేపుతుంది.డీసీఎం వాహనం రామాయంపేట పట్టణానికి చేరుకోవడంతోనే ప్రధాన రహదారిలో బియ్యం బస్తాలు ఆరు వరకు సుమారు రెండున్నర క్వింటాళ్ల బియ్యం సంచులు పడిపోయాయి. స్థానికులు అప్పటికే అక్కడికి చేరుకోవడంతో డీసీఎం డ్రైవర్ డీసీఎం వాహనాన్ని తీసుకుని పరారయ్యాడు.ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, ఎస్సై బాలరాజు ఘటనాస్థలికి చేరుకుని అక్రమంగా పడిపోయి ఉన్న బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తానని ఎస్సై బాలరాజు విలేకర్లతో వెల్లడించారు.

# ఆశా వర్కర్లపై కేసులు ఎత్తేయాలి : చందర్‌రావు



జూలూరుపాడు, మార్చి 25 : శాంతియుతంగా హైదరాబాద్ అసెంబ్లీ వద్ద ధర్నా చేసేందుకు వెళ్తున్న ఆశా వర్కర్లపై పెట్టిన అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని సీఐటీయూ జూలూరుపాడు మండల నాయకుడు చందర్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ముందు ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చందర్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశా వర్కర్లకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఎన్నికల సందర్భంలో ఇచ్చినటువంటి హామీ మేరకు కనీస వేతనం రూ.18 వేలు వెంటనే ఇవ్వాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. అందుకే ఛలో అసెంబ్లీ ముట్టడి చేస్తున్న సందర్భంలో వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం సరైంది కాదన్నారు. ఆశా వర్కర్ల డిమాండ్లను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని లేకపోతే ప్రభుత్వంపై మరింత నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు పూణెం ఝాన్సీ, మండల అధ్యక్షురాలు నీలిమ, నాయకులు దివిలి, సీఐటీయూ నాయకులు బొల్లి లక్ష్మయ్య, శారద, వసుంధర, యేసు, మణి, కళ్యాణి, వెంకట్ లక్ష్మి పాల్గొన్నారు.

## నిజామాబాద్‌లో విధులు బహిష్కరించిన లాయర్లు.. న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటుచేయాలని డిమాండ్

వినాయక నగర్, మార్చి25 : హైదరాబాద్ చంపాపేటలో అడ్వకేట్ ఇజ్రాయెల్ హత్యకు నిరసనగా నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.రంగారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాది ఇజ్రాయెల్ హత్యకు నిరసనగా నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు అత్యవసర సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్‌మోహన్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ అత్యవసర సమావేశంలో ఇజ్రాయెల్‌కు నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి సంతాప సందేశం పంపించారు. అనంతరం జగన్‌మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్ హత్యపై సమగ్ర విచారణ జరిపి హంతకులను చట్టం ముందు దోషులుగా నిలబెట్టాలని కోరారు. రాష్ట్ర, దేశవ్యాప్తంగా న్యాయవాదులు హంతక ముఠాలచే హత్యలకు గురికావడం ఆవేదన కలిగిస్తుందని అన్నారు.న్యాయవాదుల హత్యల పరంపర ఆగాలంటే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని సమగ్రంగా తయారు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందని జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో శాసనసభలో ప్రవేశపెట్టిన న్యాయవాదుల రక్షణ చట్టం ఆమోదించడానికి అన్ని రాజకీయ పార్టీలు అంగీకరించి, చట్టరూపం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ బార్ అసోసియేషన్ కార్యదర్శి వసంత్ రావ్, ఉపాధ్యక్షులు పెండం రాజు, దొంపల్ సురేశ్, కార్యదర్శి ఏ దీపక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాజేందర్, న్యాయవాదులు విఘ్నేశ్, పడిగెల వెంకటేశ్వర్, బిట్లా రవి, పిల్లి శ్రీకాంత్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు




# మద్యానికి బానిసలు అవుతున్న విద్యార్థులు!

## ప్రభుత్వ మద్యం అంగట్లో సర్కుల విద్యార్థుల చేతుల్లో దర్శనమిస్తున్నాయి
## అక్రమ మద్యాన్ని అరికట్టాలి
## అనుమతి లేని బెల్ట్ షాపులను సీజ్ చేయాలి
## ఏఐఎస్ఎఫ్ డిమాండ్



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం: ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ మాట్లాడుతూ కోసిగి మండల కేంద్రంలో ప్రభుత్వ బెల్ట్ షాపులో దొరకలసిన మద్యం గల్లీ గల్లిలోంచి నివాస గృహాలు,కిరాణా షాపుల్లోనూ మద్యం విద్యార్థుల చేతులకు ప్రభుత్వ మధ్యం అందుతుందని దాని ద్వారా విద్యార్థుల మధ్యానికి బానిసలై జీవితాలు నాశనం చేసుకుంటున్నారు అన్నారు అలాగే తల్లి గర్భగుడి లాంటి పాఠశాలల చుట్టుపక్కల మద్యం బాటిల్స్ కర్ణాటక, డబ్బాలు దర్శనమిస్తున్నాయని,అనేకమంది విద్యార్థులు,యువత, మద్యానికి బానిసలై కుటుంబాలకు తీరని అన్యాయం చేసి చనిపోయిన సంఘటనలు చాలా ఉన్నాయి అని తెలిపారు అలాగే ఎప్పుడంటే అప్పుడు.ఏ బ్రాండ్ అంటే ఆ బ్రాండ్ వైన్ షాపుల మాదిరి కిరాణా షాపులల్లో దొరకడంతో పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు అనారోగ్యం పాలు కావడంతో పాటు అప్పుల పాలు కూడా అవుతున్నారు. దీంతో పచ్చని కాపురాలు రోడ్డున పడుతున్న పరిస్థితులు ఉన్నాయ్ ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని, అదే విధంగా వైన్స్ షాపుల నుంచి బెల్ట్ షాపులకు మద్యం తరలించకుండా తగు చర్యలు తీసుకోవాలని అక్రమ మద్యం అమ్ముతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి అలాగే ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏలాంటి మద్యం బాటిల్స్ కర్ణాటక డబ్బాలు దర్శనం ఇవ్వకుండా చూడాలి,ముఖ్యంగా విద్యార్థులకు మద్యం అందకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ప్రజాసంఘాలను కలుపుకొని నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి అంజి హనుమంతు నరసింహులు అశోక్ రాము తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి : మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర్‌రావు

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 25 : బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలోనే జర్నలిస్టులకు ఉచితంగా స్థలాన్ని మంజూరు చేసిందని, ఆ స్థలాలను వెంటనే వారికి కేటాయించాలని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో ఇండ్ల స్థలాల సాధన కోసం జర్నలిస్టులు చేసిన వంటా వార్పు



కార్య క్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల న్యాయమైన కోరిక ఉచిత ఇంటి స్థలాలను వెంటనే కేటాయించాలన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులకు స్థలం కేటాయించకుంటే వారితో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వనమా రాఘవేందర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదవత్ శాంతి, మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ కౌన్సిలర్ అంబుల వేణు, రుక్మాందర్ బండారి, వేముల ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, బీఆర్ఎస్ నాయకులు కొత్వాల సత్యం, సత్యనారాయణ (సంపు), న్యాయవాది సాదిక్, నవతన్, నాగబాబు, నిజం,శివ, జానీ, కరాటే శీను, మునిలా, తూంపూరు ప్రసాద్, వినోద్, తొగర రాజశేఖర్, దూడల కిరణ్, సురేందర్, ఆవు నూరి చంద్రయ్య, పల్లెపు రాజు బొమ్మిడి రమాకాంత్, బుందుగల శ్రీధర్, కొయ్యాడ శీను, లచ్చిరం, కంచర్ల రామారావు పాల్గొన్నారు.

# రైతుల జీవితాలతో చెలగాటలొద్దు.. సీఎం రేవంత్‌కు శ్రీనివాస్ గౌడ్ వార్నింగ్



మహబూబ్‌నగర్ : రైతుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హన్వాడ మండల పరిధిలోని నాయినోనిపల్లి గ్రామంలో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రైతులకు ఇస్తామని చెప్పిన రైతు బంధు ఇవ్వండి.. రుణమాఫీ చేయండి. వడగండ్ల వానతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి.. వాటికీ నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు నష్టపోకుండా మొలకెత్తినా వడ్లను కూడా కొనుగోలు చేశామని గుర్తు చేశారు. వానకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 40 వేల సహాయం అందించాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.రైతు రుణమాఫీ అయిందని అసెంబ్లీలో మాట్లాడుతున్న మంత్రులు క్షేత్ర స్థాయిలోకి వస్తే వాస్తవాలు తెలుస్తాయి. ప్రభుత్వం రైతుల పాలిట నిర్లక్ష్యం వహిస్తే మరో పోరాటానికి రైతులు సిద్ధమవుతారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తుంది. కాంగ్రెస్ అసమర్ధ పాలన వల్ల నీళ్లులేక పంటలు ఎండిపోతున్నాయి. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు. వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలి. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి. పంట నష్టపోయిన రైతుల వివరాలని ప్రభుత్వానికి పంపించాలి. మహబూబ్ నగర్ మండల పరిధిలోని చాలా గ్రామాల్లో పంట దెబ్బతిన్నదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గారి వెంట మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, రైతు కమిటీ అధ్యక్షులు కొండయ్య, సీనియర్ నాయకులు నెత్తికొప్పుల శ్రీను, చెన్నయ్య, జంబులయ్య, పెద్ద చెన్నయ్య, రాజుయాదవ్, అనంత రెడ్డి, బాలకిష్టయ్య, హరీష్ చందర్, వెంకన్న, మాధవులు, శ్రీనివాసులు, వెంకటయ్య, తిరుపతయ్య, బలవర్దన్, రామకృష్ణ ఉన్నారు.

# ఆర్ఓబి నిర్మాణంలో అడ్డంకులు ఆదిగమించడానికి చర్యలు

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
## ఎన్.హెచ్.ఏ అధికారులతో సమావేశమైన..ఎమ్మెల్యే
## రైల్వే గేట్లపై ఆర్ఓబి నిర్మాణ పనులకు... సాంకేతిక అనుమతులు మంజూరు
## :ఎమ్మెల్యే రాము

గుడివాడ మార్చి 25:గుడివాడలో ఆర్ఓబి నిర్మాణ పనులు వేగవ ంతంగా జరిగేలో చర్యలు తీసుకు ంటున్నామని....పూర్తి స్థాయిలో పట్టణంలోని రోడ్ల అభివృద్ధికి సన్నాహాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నా రు.గు డివా డ పట్టణం రాజేంద్రనగర్ లోని తన స్వగృహంలో జాతీయ రహదారుల అథారిటీ అధికారులతో.. ..ఆర్ఓబి నిర్మాణ పనులపై ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణంలోనీ ప్రధాన రహదారుల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే రాము సమీక్షించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడారు.... గుడివాడ పట్టణంలో జరుగుతున్న రైల్వే గేట్లపై నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు.రైల్వే గేట్ల పై ప్రాంతంలో... ఆ శాఖ అనుమతులు రాకపోవడంతో నిర్మాణ పనులు ఇప్పటివరకు ప్రారంభం కాలేదన్నారు. రైల్వే శాఖ నుండి సాంకేతిక అనుమతులు వచ్చాయని,ఇతర అనుమతులు మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రధానంగా గేట్ల పై బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెట్టిన తర్వాత.... అత్యధిక రోజులు గేట్లు మూయాల్సి వస్తుందని, గేట్ల మూసి ఉంచే రోజులను తగ్గించడమే కాక, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా చివరి దశకు చేరుకున్న 216 జాతీయ రహదారిని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. అండర్ పాస్ నిర్మాణఅడ్డంకులను ఒక్కొక్కటిగా అధిగమిస్తూ వేగవంతంగా నిర్మాణ పనులు జరిగేలా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు అతి త్వరలో అనుమతులు రానున్నాయని ఎమ్మెల్యే రాము చెప్పారు. ఢిల్లీ వరకు వెళ్లైనా సరే అభివృద్ధి పనులకు నిధులు సాధించేలా ఎంపీ వల్లభనేని బాలసౌరీతో కలిసి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు

# మీరు ప్రజాధనంతో శీష్ మహల్ కట్టుకున్నారు.. మేము మాత్రం : సీఎం రేఖా గుప్తా



ఢిల్లీలో కొత్తగా కొలువుదీరిన బీజేపీ ప్రభుత్వం ఇవాళ తన తొలి బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. సీఎం రేఖా గుప్తా రూ.లక్ష కోట్లతో బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా గత ఆప్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకుందని, ఆ డబ్బును విలాసాల కోసం ఖర్చు చేసిందని ఆరోపించారు.సీఎం అధికారిక నివాసమైన 'శీష్ మహల్' మరమ్మతుల పేరిట కేజ్రీవాల్ రూ.45 కోట్ల ప్రజా ధనాన్ని ఖర్చు చేశారని సీఎం ఆరోపించారు. ఢిల్లీని లండన్‌గా మారుస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అందుకు బదులుగా ట్రాఫిక్ జామ్‌లకు నిలయంగా మార్చారని మండిపడ్డారు. అంతేకాకుండా ఎన్నో ప్రాజెక్టులను అసంపూర్తిగా వదిలేశారని ధ్వజమెత్తారు. 'మీకు (ఆప్‌ను ఉద్దేశిస్తూ), మాకు (బీజేపీ) చాలా తేడా ఉంది. మీరు హామీలు ఇస్తారు. మేము వాటిని నెరవేరుస్తాము. మీరు పొరుగు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి అవినీతికి పాల్పడ్డారు. మేము కలిసికట్టుగా దేశాభివృద్ధి కోసం పని చేస్తున్నాము. మీరు శీష్ మహల్, లక్షల విలువైన బంగారు టాయిలెట్లను నిర్మించుకున్నారు. మేము పేదలకు ఇళ్లు, మరుగుదొడ్లను నిర్మిస్తాము' అని సీఎం రేఖా గుప్తా వ్యాఖ్యానించారు. ఢిల్లీని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు బీజేపీ ప్రభుత్వం యోచిస్తున్నట్లు సీఎం ఈ సందర్భంగా ప్రకటించారు. ఇందుకోసం రూ.177 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఇందులో శీష్ మహల్ సందర్శన కూడా ఉంటుందన్నారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మరో మృతదేహం వెలికితీత.. ఇంజినీర్ మనోజ్‌కుమార్‌గా గుర్తింపు

అచ్చంపేట, మార్చి 25 : దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ నందు 33వ రోజు మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్ నందు సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు.రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. వారికోసం కేంద్ర రాష్ట్ర సంస్థలకు చెందిన అనేక విభాగాల రెస్క్యూ సిబ్బంది రాత్రింబవళ్లు మూడు షిఫ్టులుగా అన్వేషణ చేస్తున్నారు. సహాయక చర్యలకు అనేక అడ్డంకులు వస్తున్న వాటిని అధిగమిస్తూ మృతదేహాల వెలికితీతకు శాయశక్తుల శ్రమిస్తున్నారు. 8 మందిలో 16వ రోజు గురుపత్ సింగ్ మృతదేహం లభ్యం కాగా బయటకు తీసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిగిలిన ఏడుగురి కోసం అన్వేషణ కొనసాగుతుండగా ఈ రోజు రెండో కార్మికుడి మృతదేహం కనిపించింది. మిగిలిన ఆరుగురి మృతదేహాల ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.



# తాగు తాగునీటి సౌకర్యాలను పరిశీలించిన ఎమ్మెల్యే



శ్రీకాకుళం(విజయ సారథి):శ్రీకాకుళం రూరల్ మండలం కిల్లిపాలెం ప్రాంతంలో చెరువులు, సాగునీటి కాలువలు, డ్రైనేజీలు, సిసి రోడ్లు ,శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పరిశీలించారు. అనంతరం రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరువుల పరిరక్షణ, సాగునీటి కాలువలు పనులు సకాలంలో జరిపే విధంగా చర్యలు తీసుకుంటామని, చెరువులు పనులు జరిగితే సాగునీటి కోసం కొంత ఉపకరిస్తాయని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు , సిసి రోడ్ల నిర్మాణము లు పూర్తిస్థాయిలో జరిగే విధంగా, అభివృద్ధి కార్యక్రమాలు పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు , కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# జేమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు పరికరాల పంపిణీ



శ్రీకాకుళం(విజయ సారథి):చెవిటి, మూగ వారికి , అవసరమైన పరికరాలు జేమ్స్ హాస్పటల్ సౌజన్యముతో కిట్లు పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చెవిటి మూగ,నివారణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వారికి తగిన పరికరాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జెమ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

శ్రీశైలం(విజయ సారథి):చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 15న ఈ కుంభోత్సవం నిర్వహించబడ ుతుంది.అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు (కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితీ. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా మంగళవారం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది.

# లిక్కర్ స్కామ్ పేరుతో కుతంత్రాలు

## ఏదో రకంగా జగన్‌ను అరెస్ట్ చేసే కుట్ర

## ఎంపి శ్రీకృష్ణదేవరాయలుపై మండిపడ్డ పేర్నినాని

అమరావతి,మార్చి25: ఏపీలో లేని లిక్కర్ స్కాం పేరు చెప్పి కూటమి ప్రభుత్వం ఏదో ఒక రకంగా తప్పుడు ఆరోపణలతో మాజీ సీఎం వైఎస్ జగన్ ను అరెస్ట్ చేయాలని చూస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఎక్సైజ్ శాఖలో ఎండీగా పనిచేసిన వాసుదేవరెడ్డి గతంలో తనను బెదిరిస్తున్నారని హైకోర్టు న్యాయమూర్తులకు విన్నవించారని.. ఇప్పుడు ఆయనను బెదిరించి తప్పుడు స్టేటెమెంట్ లు తీసుకున్నారన్నారు. అమాయకుల పేర్లు చెప్పి ఏదో ఒక రకంగా జగన్ ను ముద్దయిని చేయాలని చూస్తున్నారన్నారు.. ఏదో ఒక రకంగా జగన్ ను అరెస్ట్ చేయాలనే ఉద్దేశ్యమే వారిలో కనిపిస్తోందన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు.. టీడీపీ గూటికి చేరి చిలక పలుకులు పలుకుతున్నారన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మీ పేరు లేకపోయినా.. మీ అంతరాత్మను తెలుసన్నారు.. తప్పుడు వాంగ్మూలాలతో కౌరవ సభలో మాట్లాడినంత మాత్రాన జంకేది లేదన్నారు. చిలక పలుకులు పలుకుతున్న కృష్ణదేవరాయలు స్కిల్ స్కాంలో చంద్రబాబుకి ఇచ్చిన ఈడీ, ఐటీ నోటీ-సులపై కూడా మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఏపీలో లిక్కర్ వ్యాపారం జరిగినప్పుడు ఏం తప్పులు జరిగాయని మీరు అనుకుంటున్నారు.. ఆ సమయంలో మీరు వైసీపీలో ఉన్నారు.. అప్పుడు ఎందుకు మాట్లాడలేదు.. గతంలో డిస్టలరీలకు చెల్లించిన రేటెంత.. ఇప్పుడు చెల్లిస్తున్న రేటెంత..అంటూ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుపై పేర్నినాని ప్రశ్నల వర్షం కురిపించారు ..

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

శ్రీశైలం(విజయ సారథి):లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి.సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం

శ్రీశైలం(విజయ సారథి):లోకకల్యాణం కోసం దేవస్థానం మంగళవారం సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది.ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి.బయలు వీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి.ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

# శ్రీ సహస్ర విద్యానికేతన్ వారి ఆధ్వర్యంలో ఫ్రీ ఎడ్యుకేషన్ ఎగ్జామ్

కాకినాడ(విజయ సారథి): గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట శ్రీ సహస్ర స్కూల్ వారి ఆధ్వర్యంలోనేటి ఆధునిక కాలానికి తగినట్లుగా అదునాతనమైన విద్యను అందించుటతోపాటుగా విలువలతో కూడిన విద్యను అందరికీ చేరువ చేయాలి అని ఉద్దేశంతో 2020లో శ్రీ కాశీ అన్నపూర్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ద్వారా స్థాపించబడిన విద్యాసంస్థ శ్రీ సహస్ర విద్యానికేతన్ స్కూల్‌స్థాపించే సమయంలోనే శ్రీ సహస్ర విద్యానికేతన్ యాజమాన్యం వారు కొన్ని భవిష్యత్తు లక్ష్యాలను ఏర్పరుచుకున్నారు. వాటిలో భాగంగానే 2025 సంవత్సరం నాటికి ప్రతి ఏటా 25 మంది విద్యార్థులకు సహస్ర ద్వారా ఉచిత విద్యను అందించాలి అనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే స్కూలు ప్రారంభ సంవత్సరం నుండి కూడా సహస్ర విద్యార్థులకు స్మార్ట్ అనే కాంపిటీటివ్ ఎగ్జామ్ ను నిర్వహించి. ప్రతి నాలుగో క్లాస్ నుండి ఎగ్జామ్ లో ప్రధమ స్థానం పొందిన ఇద్దరకీ 10వ తరగతి వరకు వారికి ఉచితంగా ఆ విద్యా,రవాణా, యూనిఫామ్, బుక్స్ ఉచితంగా గా అందిస్తున్నారు. ఈ విదంగా ప్రతి సంవత్సరం 13 మంది విద్యార్థులు ఇప్పటికీ సహస్రలో ఉచిత విద్యను పొందుతున్నారు అయితే ఈ ఉచిత విద్యను పొందే అవకాశం కేవలం సహస్ర విద్యార్థులకు మాత్రమే పరిమితం చేయకుండా..సమాజంలో మరింత మందికి ఈ అవకాశాన్ని అందించాలి అనే లక్ష్యంతో ఈ సంవత్సరం నుండి అనగా 2025 నుండి స్మార్ట్ ఆన్ కాంపిటీటివ్ ఎగ్జామ్ ను మన ముందుకు తీసుకొచ్చింది శ్రీ సహస్ర విద్యానికేతన్ స్కూల్,శ్రీ కాశి అన్నపూర్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో శ్రీ సహస్ర విద్యానికేతన్వారిచేనిర్వహించబోతున్నటువంటి ఎగ్జామ్ఎగ్జామ్ పూర్తిగా కాంపిటిటివ్ మెథడ్ లో 4థ్ క్లాస్ అకాడమిక్ సిలబస్ ను బేస్ చేసుకుని 50 మార్కుల కి నిర్వహించడం జరుగుతుంది. రాయడానికి విద్యార్థికి కావలసిన అర్హతలు ఏమనగావిద్యార్థులు తప్పనిసరిగా గవర్నమెంట్ స్కూల్లో చదివిన వారు పూర్తిచేసుకుని 5బిఫ్త్ర క్లాస్ కి రాబోతున్న వారై ఉండాలి. విద్యార్థి తల్లిదండ్రుల యొక్క వార్షిక ఆదాయం లక్ష రూపాయలకు మించరాదు.ఈ ఎగ్జామ్ కి దరఖాస్తు చేసుకోవడానికి ఇచ్చిన గడువు లోపు అప్లికేషన్ ద్వారా అప్లై చెస్కోవాలి.ఈ స్మార్ట్ ఎగ్జామ్ వల్ల ఉపయోగాలు..ఎవరైతే ఈ పరీక్షలో మెరిట్ ని సాధించి ర్యాంకును పొందుతారో వారికి ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు అనగా ఆరు సంవత్సరాల పాటు పూర్తిగా ఉచిత విద్యను అందించుటలో భాగంగా తల్లి దండ్రులు ఎటువంటి పీజు చెల్లించవలసిన అవసరం లేకుండా శ్రీ సహస్ర స్కూల్ ద్వారా స్కూల్ పీజు వెహికల్ ఫీజు తో పాటుగా స్పాన్సర్స్ యొక్క సహాయ సహకారాలతో యూనిఫామ్ ఫీజు మరియు బుక్స్ ఫీజు చెల్లించడానికి శ్రీ సహస్ర విద్యానికేతన్ స్కూల్ నిర్ణయం తీసుకుంది. ఏప్రియల్ 24 వ తేదిన జరగబోవు ఎగ్జామ్ కి మార్చ్ 21 నుండి ఏప్రియల్ 18 వరకు అర్హత ఉన్న విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.




# పోలీస్ వాహనంపై రాళ్లతో ఆందోళనకారుల దాడి

గుంటూరు జిల్లా: ఫిరంగిపురంలోని శాంతి నగర్‌లో స్థలం విషయంలో అర్ధరాత్రి ఉద్రిక్తత నెలకొంది. అయితే ఇదంతా వీడియో తీసుకున్న యువకుడిపై సీఐ రవీంద్ర బాబు దాడి చేశారు. యువకుడికి గాయాలు కావడంతో గ్రామస్థులు సీఐపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల - గ్రామస్తుల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో.. గుంటూరు జిల్లా: ఫిరంగిపురం లోని శాంతి నగర్ లో సోమవారం అర్ధరాత్రి ఉద్రిక్తత నెలకొంది. పోలేరమ్మ ఆలయానికి చెందిన స్థలం విషయంలో గ్రామస్తులకు - చిన్నికృష్ణ కుటుంబ సభ్యుల మధ్య వివాదం చోటు చేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తతగా మారడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే ఇదంతా వీడియో తీసుకున్న యువకుడిపై సీఐ రవీంద్ర బాబు దాడి చేశారు. యువకుడికి గాయాలు కావడంతో సీఐపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పోలీసుల - గ్రామస్తుల మధ్య వాగ్వాదం జరిగింది.ఈ క్రమంలో పోలీసుల వాహనంపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. దీంతో వాహనం అద్దాలు ధ్వంసమయ్యాయి. సీఐ క్షమాపణ చెప్పాలని కర్నూలు -గుంటూరు రాహదారిపై ఆందోళనకారులు టైర్లు తగలపెట్టి రాస్తారోకో నిర్వహించారు. దీంతో రాహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఆందోళనకారులను పోలీసులు చెదరగొట్టారు. ముందుగా గ్రామస్తులు దాడికి ప్రయత్నించి, కారుపై రాళ్లు రువ్వారని సిఐ రవీంద్ర బాబు అన్నారు.

# నందీశ్వరస్వామికి విశేషపూజ

శ్రీశైలం(విజయ సారథి):లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి శనగల బసవన్న స్వామివారికి విశేషార్చనలను నిర్వహించనున్నది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది.వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయుడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# కర్ణాటక గవర్నర్ పర్యటన సందర్భంగా భద్రత ఏర్పాట్ల పరిశీలన



నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్. శ్రీశైలం/ నంద్యాల(విజయ సారథి):కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్ మంగళవారం నంద్యాల జిల్లా శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శనం నిమిత్తం శ్రీశైలంలో పర్యటించనున్న సందర్భంగా గవర్నర్ పర్యటించే ప్రదేశాలను జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ స్వయంగా సందర్శించి భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి మరియు స్పెషల్ పార్టీ పోలీసు బృందాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని తగు సూచనలు చేశారు. అడిషనల్ ఎస్పీ చంద్రబాబు శ్రీశైలం సీఐ జి.ప్రసాదరావు తదితరులున్నారు.

# కరాటే మాస్టర్, పవన్ కల్యాణ్ గురువు మృతి

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గురువు, ప్రముఖ కోలీవుడ్ నటుడు షిహాన్ హుసైని తుది శ్వాస విడిచారు. బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన చెన్నై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. నేడు (మంగళవారం) చనిపోయారు. హుసైని మృతిని ధ్రువీకరిస్తూ.. ఆయన కుటుంబ సభ్యులు ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు. బసంత్ నగర్‌లోని హుసైని నివాసంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు ప్రకటించారు.'హుసైని మృతి చెందారని తెలపడానికి బాధపడుతున్నాము ఆయన మృత దేహాన్ని బసంత్ నగర్ నివాసంలో సాయంత్రం వరకు ఉ ంచుతున్నాము. సాయంత్ర 7 గంటలకు ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తున్నాము‘ అని కుటుంబ సభ్యులు వెల్లడించారు. హుసైని మృతిపై పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.హుసైని.. ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవన్ కల్యాణ్‌కు మార్షల్ ఆర్ట్స్, కరాటే, కిక్ బాక్సింగ్‌లో ట్రైనింగ్ ఇచ్చారు. ఆర్చరీలోనూ శిక్షకుడిగా ఉన్నాడు హుసైని. ఈ రంగంలో ఆయన సుమారు 400 మందికి పైగా ట్రైనింగ్ ఇచ్చారు.హుసైని 1986లో రిలీజ్ అయిన పున్నగై మన్నన్ సినిమా ద్వారా కోలీవుడ్‌కు పరిచయం అయ్యారు. పలు చిత్రాల్లో నటించారు. అయితే విజయ్ హీరోగా నటించిన బది?ర సినిమా హుసైనికీ గుర్తింపునిచ్చింది.




PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com